ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 19TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 200 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 19 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 200 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన



# ప్రశాంతంగా బీసీ బంద్

-ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
-బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
-బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
-బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
-అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు



**హైదరాబాద్,అక్టోబర్18:**
బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో



## తల్లిదండ్రులను పట్టించుకోని
# ఉద్యోగులపై చర్యలు

-త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం
-ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందచేస్తాం
-త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి
-గ్రూప్-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,అక్టోబర్18:**
నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో..

## మహారాష్ట్రలో ఘోర
# రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు.. 8మంది ప్రయాణికుల దుర్మరణం

**ముంబై,అక్టోబర్ 18:**
మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో తీసుకెళు_న్న వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో ఎనిమంది దుర్మరణం చెందారు. తొలుత ఆరుగురు చనిపోగా..ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ఈ ప్రమాదంలో 28 మంది గాయపడ్డారు. వీరి కూడా 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మహారాష్ట్రలోని నందూర్బార్ జిల్లాలోని చాంద్శైలి ప్రాంతం(అరజీనిటబజీత్గి÷తి ఉరజీబి ంఞఞతిటIనిబి) సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. శనివారం



## దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు
# బాగా తెలుసు

అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు
హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు

**హైదరాబాద్,అక్టోబర్ 18:**
దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన వారు ఇప్పుడు మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇలా విమర్శలు చేసి,



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో
# కొనుగోళ్ల జోరు

అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్




**న్యూఢిల్లీ,అక్టోబర్18:**
ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు.

## గతాన్ని మరచి
# మాట్లాడొద్దు

పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక





## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా
# పునరుద్ధరణ చేస్తాం

సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం
కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

# ప్రశాంతంగా బీసీ బంద్

ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్

నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో

# కొనుగోళ్ల జోరు


జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది

దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోని

# ఉద్యోగులపై చర్యలు






అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్

అన్నారు. మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.



## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

# పునరుద్ధరణ చేస్తాం

**పాట్నా,అక్టోబర్ 18:**
జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్మూకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## మహారాష్ట్రలో ఘోర

# రోడ్డు ప్రమాదం

ప్రయాణికులను తీసుకువెళ్తున్న వాహనం చాంద్శెలి ఘాట్ లో ప్రాంతంలో అదుపుతప్పి లోయలో పడింది. మూలమలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బాధితులంతా స్థానికంగా ఉండే ఓ పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలోనే మరికాసేపట్లో ఇళ్లకు చేరుకుంటాము అనుకునే సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఒకే ప్రాంతానికి చెందిన 8 మంది మృతి చెందడటంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇలా నిత్యం కొందరు డ్రైవర్ల నిర్లక్ష్యానికి, ఇతర కారణాలతో ఎంతో మంది అమాయకులు బలవుతున్నారు. వాహనాలు, వాటిని నడిపే డ్రైవర్ల విషయంలో ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు.

## దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు

# బాగా తెలుసు

అవినీతి, అక్రమాలను దాచుకోలేరని గట్టిగా హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20

నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు. విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచు కోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా విమర్శలు చేస్తున్న హరీష్ రావు తదితరుల తీరుపై శ్రీధర్ బాబు మండిపడ్డారు. పదేళ్లలో చేయలేని ఎన్నో పనులను ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో తాము చేసి చూపామని అన్నారు.

## గతాన్ని మరచి మాట్లాడొద్దు

లక్నో,అక్టోబర్18: పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

హైదరాబాద్,అక్టోబర్ 18: సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

## బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది

### బస్సుల నిలిపివేతతో బస్టాండ్లలో పడిగాపులు

హైదరాబాద్,అక్టోబర్18: దీపావళికి ముందు బంద్ నిర్వహించడంపై ప్రయాణికులు భగ్గుమన్నారు. పండగ ముందు బస్సులు బంద్ ఏంటని నిలదీసారు. బంద్ చేస్తున్న నాయకులతో పలుచోట్ల వాగ్వాదానికి దిగారు. బస్సులు బంద చేస్తే గ్రామాలకు ఎలా వెళ్లాలని అన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని కోరారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెప్పారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాసారు. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సిద్దిపేట, సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు.

## బిసి బంద్ సందర్భంగా ఉద్రిక్తత

### నల్లగొండలో కార్ల షోరూమ్‌పై దాడి

నల్లగొండ,అక్టోబర్ 18: బీసీ 42శాతం రిజర్వేషన్లకోసం బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్రవ్యాప్త బంద్ ప్రశాంతంగా సాగింది.శనివారం అన్ని జిల్లాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ క్రమంలో నల్గొండ జిల్లాలో బీసీ జేఏసీ బంద్ ఉద్రిక్తతకు దారి తీసింది. పట్టణంలోని చర్లపల్లి పవన్ మోటార్స్ కార్ల షోరూంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. బంద్ చేయకుండా షోరూం ఓపెన్ చేసారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు షోరూం అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నల్గొండ డీఎస్పీ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్? సిటీలో కూడా వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్? లో పాల్గొన్నారు. జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర బీసీ సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం కోసం బీసీల సంఘాల బంద్ పిలుపు మేరకు జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ సంఘాల నేతలు బంద్ లో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్?పాటించారు. బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యారు. ఎంజీబీఎస్, కంటోన్మెంట్, ఫికెట్ లలో బస్సులు డిపోలలోనే ఉండిపోయాయి. మరోవైపు దిల్ సుఖ్ నగర్ డిపోలో ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందగా బీసీ బంద్? పాటించారు. దీంతో పండక్కి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంద్ ప్రభావం తో ఉప్పల్ మెట్రో రైలు ప్రయాణాన్ని ఎంచుకున్నారుప్రయాణికులు.

# బిసి సంఘాల రాష్ట్రవ్యాప్త బంద్ లో పాల్గొన్న కేసముద్రం బీజేపీ శ్రేణులు.

## బిజెపితోనే బిసిలకు న్యాయం

## బిసిని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించి శాసన సభా ఎన్నికలలో పాల్గొన్న ఏకైక పార్టీ బిజెపి

### పొదిల నరసింహ రెడ్డి ,బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 18/అక్షరం న్యూస్ :-**

స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లపేరుతో బీసీ లను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉప్పునూతల రమేష్ బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు శనివారం 18న జరిగిన బీసీ బంద్ ఫర్ జస్టిస్ సందర్భముగా బీసీ సంఘాల జేఏసీ నిర్వహించిన బంద్ కు మద్దతుగా బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ నేతృత్వంలో కేసముద్రం బీజేపీ శ్రేణులు మహాత్మా జ్యోతిరావు పులే విగ్రహానికి మాలర్పణ చేసి మోటార్ బైక్ లపై అన్ని ప్రధాన కూడలిలో ర్యాలీగా వెళ్లి బంద్ లో పాల్గొన్నారు.ఈ బంద్‌లో వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు,స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ సందర్భముగా బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహ రెడ్డి మాట్లాడుతూ బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా,స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గడం, రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని అన్నారు.బిసి ని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించి శాసన సభా ఎన్నికలలో పాల్గొన్న ఏకైక పార్టీ బిజెపి అని రానున్న రోజుల్లో బిజెపి తోనే బిసిలకు న్యాయం జరుగుతుందని అయన అభిప్రాయ పడ్డారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని,42 శాతం పేరిట కాంగ్రెస్ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని,ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో పేరిట కుట్రపన్ని బీసీలను మోసం చేసిందన్నారు.రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు.బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని,కోర్టు తీర్పు నిదర్శనమని అన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే బిజెపి రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్ పేరుతో బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు.రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి,రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం ఇష్టం లేకనే అలవిగాని హామీలు యిచ్చి బిజెపి పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ , రాజకీయ పబ్బం గడుపుతున్నారు ఆని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాము ముందు ఉండి పోరాడుతామని ఉప్పునుతాల అరమేష్ వెల్లడించారు.బిజెపి కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,బోనగిరి ఉపేందర్ లు మాట్లాడుతూ గతంలో స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే, 2019లో 23 శాతానికి కుదించారని,రిజర్వేషన్ల విషయంలో బీసీల కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ , జనగణనలో ముస్లింలను బిసిలో కల్పి చూపెట్టి , చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకు కాంగెస్ ప్రభుత్వమే పరోక్షంగా అడ్డుపడుతూ సామాజిక న్యాయానికి,సహజ న్యాయా సూత్రాలకు విఘాతం కలిపిస్తునదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రామడుగు వెంకటాచారి,మండల సీనియర్ నాయకులు గాంతి వెంకట్ రెడ్డి,మండల కార్యదర్శి జాతోత్ నరేష్,సింగంగంశెట్టి మధుకర్,బొల్లోజు వీరన్న ,పలస రవీందర్ , కముటం కృష్ణమూర్తి ,వేల్పుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారు

## మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 18 అక్షర న్యూస్**

కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సందర్భంగా అలవి గాని వాగ్దానాలు చేసి గద్దెనెక్కి, దాంట్లో ముఖ్యంగా బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ చెప్పి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఆ రోజు వాగ్దానాలు చేసి గద్దెనెక్కి, ఇవాళ బీసీ బిడ్డలను మోసం చేస్తా ఉందనీ, పార్లమెంట్లో చట్టం ద్వారా సాధించాల్సినటువంటి ఈ రిజర్వేషన్స్ ని మీరు కేవలం జీవో అని చెప్పి మభ్యపెట్టి, ఇవాళ బీసీ బిడ్డల్తో చెలగాటం ఆడుతా ఉన్నారనీ పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెద్దపల్లి పట్టణ బంధు కార్యక్రమంలో సుమారు 500 బైక్ లతో బట్టలను ర్యాలీ తీసి, బస్టాండ్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లయితే పార్లమెంట్లో నైన్త్ షెడ్యూల్లో చర్చి బిల్ పాస్ చేసి రిజర్వేషన్లు అమలు చేయవలసిన కార్యక్రమాన్ని, కాంగ్రెస్ పార్టీ ఒకసారి ధర్నా, మరొకసారి జీవో, మరోసారి కోర్టు అంటూ బీసీ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. %దీజ% రిజర్వేషన్లు సాధించాలని మీకు చిత్తశుద్ధి ఉన్నట్టయితే ఢిల్లీలో ధర్నా కార్యక్రమం అనంతరం, మీ అధిష్టానాన్ని ఒప్పించి కాంగ్రెస్ మీ కూటమికి, కాంగ్రెస్కు ఉన్న ఎంపీ సీట్లతో ఎందుకు పార్లమెంట్లో చట్టాన్ని చేసే విధంగా ఒత్తిడి ఎందుకు తేలేకపోయారు. అప్పుడేమో ఢిల్లీలోని ధర్నాలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే మరి బీసీ రిజర్వేషన్ సాధిస్తామని చెప్పు, మళ్ళీ హైదరాబాద్ చేరి జీవో అంటూ దాని ద్వారా బీసీ బిడ్డలకు రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెప్పి తిరిగి బీసీలను మోసం చేస్తా ఉన్నారన్నారు. బీసీ రిజర్వేషన్లు పార్లమెంట్ లో చట్టం ద్వారా మాత్రమే సాధ్యమౌతోందన్న అన్న విషయం మీకు తెలియదా? మరి తెలిసి ఉండి కూడా ఎందుకు బీసీ ప్రజలను మోసం చేస్తా ఉన్నారు? ఈ రకమైనటువంటి మోసాలతో ఎంతకాలం మీరు పాలన సాగిస్తా ఉంటారనీ నష్టించారు. ఇటువంటి పనులకు మీరు రాబోయే రోజుల్లో ఖచ్చితంగా మీరు ప్రాయశ్చిత్తం అనుభవించాల్సిందేనని పేర్కొన్నారు. ఇవాళ బీసీ బిడ్డలను మోసం చేసి మీరందరూ కూడా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని, అంతే తప్పితే నిజంగా మీ మనసులో మీ అంతర అంతరాల్లో మీకు ఎక్కడా కూడా బీసీలు బాగు చేయాలని ఆలోచన లేదని పేర్కొన్నారు. కేవలం మీ ఓటు కొరకు, మీ సీటు కొరకు, మీ కుర్చీల కొరకే ఆ రోజు అబద్ధం చెప్పడం జరిగింది. ఇప్పటికైనా మరి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం మరి బీసీ బిడ్డలకు ఏదైతే అన్యాయం చేస్తా ఉన్నదో, అన్యాయాన్ని అరికట్టాలనీ, వారికి న్యాయం చేయాలనీ పిలుపునిచ్చారు. రాజ్యాంగబద్ధంగా వారికి సక్రమించాల్సినటువంటి హక్కుల్ని వారికి ఇవ్వాలని, వారికి చెందాల్సిన రిజర్వేషన్స్ ఏవైతే ఉన్నాయో విద్యా ఉద్యోగాలతో పాటు రాజకీయ పదవుల్లో కూడా వారికి రిజర్వేషన్ కల్పించినట్లయితే వారికి సమాజంలో, వారి జీవితాల్లో వెలుగు వచ్చేటువంటి అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటివన్నీ ఏమీ లేకుండా ఇవాళ మీరు బీసీలను. మోసం చేస్తా ఉన్నారని, అందుకే మీరు చేసిన మోసానికి ఇవాళ యావత్ బీసీ బిడ్డలందరూ బీసీ సంఘాలన్నీ కూడా కలిసి 'బంద్ ఫర్ జస్టిస్' అని చెప్పి బంద్ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పిలుపుతో పెద్దపల్లి నియోజకవర్గంలోని బిసి బిడ్డలతో పాటు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులన్నీ బందుకు మద్దతు ప్రకటిస్తూ ఈ బందులో పాల్గొనడం జరిగిందన్నారు. సుమారుగా 500 ల బైకులతో పట్టణంలోని వీధుల గుండా ర్యాలీ చేస్తూ, బీసీ బిడ్డలకు న్యాయం చేయాలని చెప్పి నినదిస్తూ వారికి మేలు జరగాలని చెప్పి కోరుతూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి పార్లమెంట్ ద్వారా మాత్రమే సంక్రమించేటువంటి హక్కుల్ని మరియు రిజర్వేషన్స్ లను సాధించేందుకు కృషి చేయాలని హితవు చెప్పారు. ఎన్నికల పేరుతో మోసం చేయెుద్దని ప్రభుత్వానికి సూచించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డలనే కాదు మా మహిళా తల్లుల్ని, రైతుల్ని, మా వృద్ధులను, వికలాంగులను అంతేకాకుండా విద్యార్థినలకు స్కూటీలు ఇస్తామని, ఇలా సమాజంలోని అన్ని వర్గాలను, మీరు మరి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఏవైతే మీరు వాగ్దానాలు చేసినారో ఆ వాగ్దానాలు నెరవేర్చాలని, లేనిచో ఈ ప్రజల మీకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేనప్పుడు స్వచ్ఛందంగా ఈ ప్రభుత్వం దిగిపోవాల్సినటువంటి అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఎల్లకాలం ఓపిక పట్టలేరని, ఏదో ఒక రోజు మరి మీ కాంగ్రెస్ ప్రభుత్వం మీద తిరగబడేటువంటి అవకాశం కూడా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు , ఆనాడు ఎలక్షన్ కోసం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ప్రజలకు మేలు చేయాలని ప్రజల పక్షాన, ముఖ్యంగా బీసీ బిడ్డల పక్షాన, పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రజలందరి పక్షాన, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసిలు గంట రాములు, వంగల తిరుపతి రెడ్డి, %దీ=ాూఎ% జిల్లా కోఆర్డినేటర్ కోయడ సతీష్ గౌడ్ తోపాటు పట్టణ నాయకులు సయ్యద్ మోబినోద్దీన్, లైసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, ఖదీర్ ఖాన్, సయ్యద్ జావిద్, వెన్నం రవీందర్, పల్లె మధు, వైద శ్రీనివాస్, కమటం శ్రీధర్, జుబేర్, బైరం నటరాజ్, దాసరి శ్రీనివాస్, అతిక్, ముబషీర్, రేండ్ల నాగరాజు, లవన్ కుమార్, కొంతం సురేష్, జహీర్, గొట్టేముక్కుల శ్రీనివాస్, ఆదిల్, కుక్క మనోజ్ కుమార్, మండల నాయకులు మాజీ సర్పంచ్ తీగల సదయ్య, సంజీవరెడ్డి, చీకటి పోషాలు, నాయకులు సలేందర రాములు, తాడిశెట్టి శ్రీకాంత్, నూనెటి కుమార్, కోయిడ శీను, మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, నాయకులు సలేంద్ర రాములు, బాలసాని ఈశ్వర్ గౌడ్, ధరంపురి, %ూాాజూ% డైరెక్టర్ లు మెట్టు సమ్మయ్య, మేకల కుమార్, సలేంద్ర శ్రీనివాస్ , సిలార రమేష్ వంశీలతోపాటు వేణుగోపాలరావు, ఆకుల శ్రీనివాస్, ఆవుల సంతోష్, బాలసాని నరేష్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు

## జీవనశైలి మార్పుల వల్ల వయసుతో సంబంధం లేకుండా హార్ట్ స్ట్రోక్స్

### సిపిఆర్‌పై జిల్లా కోర్టులో అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 18 అక్షరం న్యూస్**



సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు అని జీవనశైలిలో మార్పుల వల్ల వయసుతో సంబంధం లేకుండా హార్ట్ స్ట్రోక్స్ వస్తున్నాయని అన్నారు జిల్లా జెడ్జి కే. సునీత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో శనివారం సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసుసిటేషన్ పై అవగాహన కార్యక్రమం సునీత కుంచాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, పెద్దపల్లి సహకారంతో జిల్లా కోర్టు సిబ్బందికి, అడ్వకేట్ ల కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా.మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం వారు పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ జీవన శైలిలో మార్పులు తెచ్చుకోవాలని నిత్యం వ్యాయామం చేయాలన్నారు తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలని ఉప్పు వాడకాన్ని తగ్గించాలన్నారు అధిక బరువు నియంత్రణలో పెట్టుకోవాలి అని సూచించారు. ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలని నాడి పనిచేయడం లేదని గమనించిన వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చని ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు. జిల్లా జడ్జి కె.సునీత మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్ లు ఈ ప్రక్రియ యందు అవగాహన పెంపొందించుకోవాలి అని అన్నారు ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుందని ఎవరికైనా గుండె ఆగిన సందర్భంలో సరియైన సమయంలో స్పందించి సిపిఆర్ చేసి ప్రాణాలను రక్షించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, సెక్రటరీ కె.స్వప్న రాణి , ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. కిరణ్ కుమార్, డా.మమత, న్యాయవాదులు మరియు జిల్లా న్యాయస్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## వామపక్షాల ఆధ్వర్యంలో బీసీ బంద్ జయప్రదం.





**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 18/అక్షరం న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్ర బీసీ జాక్ పిలుపుమేరకు కేసముద్రం మండలంలోని వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం,ఎం సిపిఐ యు, సిపిఐ ఎంఎల్ నూడెమ్మక్కసి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందాల ఆధ్వర్యంలో మండల బంధు జయప్రదం చేయడం జరిగింది ఈ యొక్క బందుకు వాణిజ్య వ్యాపారవేత్తలు గవర్నమెంట్ కాలేజీ స్కూల్స్ చిరు వ్యాపారు అందరూ సహకరించిన వారికి వామపక్ష పార్టీల తరఫున విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తూ బంధు కార్యక్రమంలో సిపిఐ నాయకులు చొప్పరి శేఖర్,కౌ టం ఉపేందర్,నల్ల మాస వీరస్వామి,ఎర్రోజు కర్ణాకర్, దాసరి సాయిలు,కన్నెబోయిన బిక్షపతి, సిపిఎం నాయకులు గొడిశాల వెంకన్న,బొబ్బల యాకుబ్ రెడ్డి,చాగంటి కిషన్, జయరాజ్,సోమర పుల్లయ్య, నీరుటి జలంధర్, కేశ తులసి, మొగ్గ వెంకన్న,మహేందర్, సిపిఐ ఎంఎల్ ఎండి శివారపు శ్రీధర్,బట్టు నాగేశ్వరరావు, కొట్టం అంజయ్య,బొమ్మగాని వెంకన్న,హనుమంతు,ఎం సిపిఐ యు కంచ వెంకన్న, బొల్లోజు రామ్మోహన చారి, మాచర్ల వెంకన్న,ఆవుల కట్టయ్య,జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జోన్ అధ్యక్షులుగా జోగు డాంగయ్య



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 18/అక్షరం న్యూస్ :-**

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్( ట్రస్మా) కేసముద్రం జోన్ (కేసముద్రం, ఇనుగుర్తి,గూడూరు మండలాలు) అధ్యక్షులుగా లాల్ బహుదూర్ స్కూల్, ఉప్పరపల్లి కరస్పాండెంట్ జోగుడాంగయ్య ఎంపికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన జోన్ జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా ప్రతిభ స్కూల్, ఇనుగుర్తి, కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య కోశాధికారిగా, గౌతం కాన్సెప్ట్ స్కూల్,గోవిందాపురం కరస్పాండెంట్ మేకల యాకయ్యలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.ఈ కమిటీ రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పింగిలి శ్రీనివాస్,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పటాకుల వల్ల కలిగే కాలుష్యం నియంత్రణకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -18 అక్షరం న్యూస్**

జిల్లాలోని ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను నిర్విరామంగా వాడకుండా, ప్రభుత్వం, తెలంగాణ పర్యావరణ నియంత్రణ మండలి సూచించిన విధంగా మాత్రమే వినియోగిస్తూ కాలుష్యం నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తాజా నివేదిక ప్రకారం, 2024లో పటాకులు వాడే దీపావళి రోజున, కాలుష్యం సాధారణ ప్రమాణాల కంటే అధికంగా ఉన్నాయి. దీని వల్ల ప్రజారోగ్యం పై దుష్ప్రభావాలు పడే అవకాశముందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన పరిమిత సమయాల్లో (రాత్రి 8:00 నుంచి 10:00 వరకు) మాత్రమే పటాకులు ఉపయోగించాలని, హాస్పిటల్స్, పాఠశాలలు, ఇతర శాంతి ప్రాంతాల్లో పటాకులు వాడటం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు.ప్రజలందరూ శ్రద్ధగా వ్యవహరించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం.

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య.

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 18 అక్షరం న్యూస్**

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా బీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాకా కాలేల్కర్ కమిషన్ ని అడ్డుకున్నది కాంగ్రెస్ అని విమర్శించారు. కాన్షీరామ్ పోరాటం వలనే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాయని తెలిపారు. రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో బందుకు మద్దతు ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. లోపభూయిష్టమైన జీవో నెం.9 తెచ్చి బీసీలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, బీసీ రిజర్వేషన్ల అంశంను 9వ షెడ్యూల్ లో చేర్చే అధికారం ఉన్న బీజేపీ ఎందుకు చేర్చడం లేదని నిలదీశారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంను 9 వ షెడ్యూల్ లో చేర్పించాలని డిమాండ్ చేశారు. చేర్చడం చేతకాక పోతే నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్, నియోజకవర్గ అధ్యక్షులు జనగామ లింగయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జనగామ మల్లేష్ , సీనియర్ నాయకులు సలిగంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులతో రామగుండం నగరం కొత్త రూపు సంతరించుకుంటుంది

### రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అభివృద్ధిపనులతో నగరం కొత్త రూపు సంతరించుకుంటున్నదని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం నగరంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు . జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 197 . 5 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను శిలా ఫలకం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల కోసం సారవంతమైన భూములను త్యాగం చేసిన జనగామ ప్రాంతాన్ని సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధిలో వెనుక పడి పోయిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత జనగామ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చు ట్టామని అన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన జనగామ త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి ఆలయ%శీ% శిధిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో గతంలో ఉన్న విధంగా పునర్నిర్మించి తీరతానని అన్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి తాను చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సుమారు పది కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధి కి మంజూరు చేసినప్పటికీ పురావస్తు శాఖ ద్వారా పనులు జరగవల్సిఉన్నందున కొంత జాప్యం జరుగుతున్నదని అన్నారు. ఆలయాన్ని చేరుకోవడానికి ఉన్న మూడు మార్గాలను వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని అన్నారు. గుళ్ళ జనగామ గా పేరున్న గ్రామానికి మునుపటి ఖ్యాతి తీసుకువస్తానని అన్నారు. ఆ తరువాత ఇందిరా నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మురికివాడగా పేరున్న ఇందిరా నగర్ లో తాము చేపట్టిన అభివృద్ధి పనులతో సకల వసతులు సమకూరి అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రణాళికా బద్దంగా అభివృద్ధి కొనసాగుతున్నదని అన్నారు. అనంతరం మాతంగి కాలనీలో నిర్వహించిన కార్యకతరమంలో భవానీ నగర్ , విజయ్ నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 181.75 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దీపం కింద చీకటిగా ఉన్న మాతంగి కాలనీ , ఖాజిపల్లి ప్రాంతాలకు కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరిగే ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు , డివైడర్ , సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి అరికట్టగలిగామని అన్నారు. రెండేళ్ల కాలంలో ఈ డివిజన్ లో నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. డివిజన్ ప్రజల అభ్యర్థన మేరకు మరో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. మరో వారం రోజుల్లో ఈ డివిజన్ లో పాద యాత్ర చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్య తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనులను ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు వేగంగా , నాణ్యత తో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కూడా నగర పాలక సంస్థకు సహకరించి ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న రీతి లోనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర , ఇ ఇ లు రామన్ , శివానంద్ , తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ధాతు శ్రీనివాస్ , ముస్తాఫా , బాల రాజ్ కుమార్ , పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), అక్టోబరు18:**

కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపనికి గురైన యువకుడు చెట్టుకు ఉరి వేసుకునిఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జాపర్ గూడెంలో శనివారం చోటు చేసుకుంది. తోకల యాదగిరి-సువర్ణ దం పతులకు అజయ్. అరవింద్ ఇద్దరు కుమారులు. తోకల అజయ్ (24) పెద్ద కుమారుడు కొద్దిపాటి మతిస్థిమితం కోల్పోయిన అజయ్ తల్లిదండ్రులతో గొడవ పడి మనస్థాపంతో ఇంటి నుండి వెళ్లిపోయి గ్రామ శివారులో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి యాదగిరి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్‌టిపిసి వికాస తరంగిణి ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎఫ్ సి ఐ సమీపంలోని లక్ష్మీపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న రామానుజ జీయర్ స్వామి వారి 69వ తిరునక్షత్ర (జన్మదిన) సందర్భంగా, ఎన్టీపీసీ వికాస తరంగిణి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ తరపున 25 వేల రూపాయల విలువ గల బ్యాగులు పాఠశాల విద్యార్థులందరికీ అందజేశారు. ఈ సేవా కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, జిహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, కీర్తికుమార్, అన్నం రవిప్రసాద్, అనిత, లక్ష్మీపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆరోగ్య నిర్వాహకురాలు పారిజాతం మేడం మరియు గ్రామ పెద్ద మాధవరావు పాల్గొన్నారు.

### బీసీలకు 42% రిజర్వేషన్లకు రాష్ట్రంలో మద్దతు ఇచ్చి, కేంద్రంలో అడ్డుపడుతున్న

# బిజెపి ద్వంద వైఖరికి వ్యతిరేకంగా నిరసన

### కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి.: వై య్యాకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్.




**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీల పట్ల దొంగ నాటకాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై యాకయ్య గారు పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్కు పంపితే తాను ఆమోదించక రాష్ట్రపతికి పంపించారు. బీసీల వ్యతిరేక నిర్ణయానికి పాల్పడిన గవర్నర్ను కలిసి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే నిరాకరించ దాన్ని వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకత్వం రాజ్ భవన్ ముందు బైఠాయించారు ధర్నాలో పాల్గొన్న సిపిఎం నాయకుల పైన పోలీసుల దౌర్జన్యాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం ఆర్డినేషన్ గవర్నర్కు పంపితే, దానిని ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వానికి పంపించడం దురదృష్టకరం. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దాన్ని ఆమోదించకుండా తొక్కి పెడితే, మరొకవైపు బీసీలకు రిజర్వేషన్లకై రాష్ట్రంలో బీసీ సంఘాల బందు పిలుపులో బిజెపి పాల్గొనడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమే. తెలంగాణ ప్రజలు 8 మంది పార్లమెంట్ సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎమ్మెల్యేలను, ముగ్గురు ఎమ్మెల్సీలను తెలంగాణ రాష్ట్రం నుంచి బిజెపి గెలుచుకుంటే, వారు కేంద్రం పై ఎలాంటి ఒత్తిడి చేయకుండా ఇక్కడ బందులో పాల్గొనడం తెలంగాణ ప్రజలను మోసం చేయడానికే. బిజెపి తన దొంగ ద్వంద వైఖరిని విడనాడాలి. కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించి, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారా బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి ఎం రామాచారి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, ఏరియా కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, ఏ నర్సింగరావు, టి రవీందర్, అక్కపాక శంకర్, టి లక్ష్మయ్య, పి సునీత, అశోక్, రాజు,పురుషోత్తం రఘుపతి తదితరులు పాల్గొన్నారు

## తల్లితండ్రుల జ్ఞాపకార్థము వైకుంఠ రథం విరాళం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -18(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలో కీర్తిశేషులు చేపూరి ఎల్లవ్వ రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు చేపూరి శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్ లు శనివారం ఉచిత వైకుంఠ రథాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి కి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తమ తల్లి తండ్రి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్ని రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయం చేయడానికి వైకుంఠ రథాన్ని అందజేచేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా గ్రామం తరుపున వారికీ సన్మానం చేసారు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు

# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలాడుతోంది"

**చట్టబద్ధత లేకుండా బిల్లును తయారు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా...?**
**రాజకీయ పార్టీలు బీసీలను ఓ పావుగా వాడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు**
**42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదు**
**కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు : వనమా రాఘవ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 18/అక్షరం న్యూస్ :**

దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకుణేంతవరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, రాజకీయ పార్టీలు బీసీలను ఓ పావుగా వాడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అధికారంలోకి రావాలనే కుటిల బుద్ధితో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. 50 శాతం మించకుండా రిజర్వేషన్లను కేటాయించాలని రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ, తమ ఇష్టానుసారంగా బీసీలను మరో మారు మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, తీరా చట్టబద్ధత లేకుండా తీర్మానాలు చేసి హడావుడిగా రిజర్వేషన్లను ప్రకటిస్తే కోర్టు అడ్డుకోకుండా ఉంటుందా...? అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగ పరిధిలో ఉంటుందని, ఆ మేరకు నిర్ణయం తీసుకోవాల్సింది పోయి ఇష్టానుసారంగా చట్టాన్ని రూపొందించారని, రిజర్వేషన్లు చెల్లవనే విషయం ప్రభుత్వానికి తెలిసి కూడా రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .

**అందరూ శాకాహారులే.. రొయ్యల మూట ఎలా మాయం**
**అన్న చందంగా ఉంది అధికార పార్టీల తీరు**

చట్ట సభల్లో తీర్మానం చేసిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు కట్టుబడి పని చేయాల్సిన అవసరం ఉందని, కానీ ఆ పార్టీల ప్రజా ప్రతినిధులు ఈ బందులో పాల్గొనడం చూస్తుంటే అందరూ శాకాహారులే రొయ్యల మూట ఎలా మాయమనే తీరులో ఉండటం కొంత విస్మయానికి గురిచేస్తుందన్నారూ. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, వేముల ప్రసాద్, జేఏసీ చైర్మన్ కొదమూరు సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగబాబు, నవతన్, హుస్సేన్, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, సత్యనారాయణ (సంపూ), హైమద్, అచ్చ నరేందర్, కరాటే శీను, గట్టుమళ్ళ కనకరాజు, పూర్ణ ,తుంపిరి ప్రసాద్, వినోదు, వడ్డరి రాజు, మహేష్, పొగాకు వెంకటేశ్వర్లు, భార్గవ్, జగేదేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లకు ఎన్టీపీసీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మద్దతు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఎన్టిపిసి పట్టణంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం సెలూన్ షాపులు స్వచ్ఛందంగా బంద్ చేశారు. బీసీల హక్కుల కోసం తమ సంఘీభావం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు కంది చంద్రయ్య, సిలివేరి అంజి, ఎస్. అంజయ్య, చిన్న కొమురయ్య, చెన్న రమేష్, చెన్న రామ్, చెన్న లక్ష్మణ్, రణధీర్, రాజయ్య, కంది సాగర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, బీసీలకు సమాన హక్కులు రావాలన్నదే తమ లక్ష్యమని, రిజర్వేషన్ల కోసం చేపడుతున్న ఉద్యమాలకు తమ పూర్తి మద్దతు ఉందన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా నాయకుడి జన్మదిన వేడుకలు

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 18/అక్షరం న్యూస్:**

బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గుత్తికొండ రాంబాబు జన్మదిన వేడుకలను ఈరోజు జమ్మికుంటలో బీజేపీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ రాంబాబు క్రమశిక్షణ గల నాయకునిగా పార్టీ పట్టిస్తున్న కోసం కృషి చేస్తున్నాడని కొనియాడారు.రాబోయే రోజుల్లో ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో రాంబాబు బిజెపిలో మరిన్ని ఉన్నత పదవులు పొంది పార్టీకి సేవ చేయాలని, అతను ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. రాంబాబు జన్మదిన వేడుకల్లో జిల్లా బిజెపి ఉప్షాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బిజెపి నాయకుడు మట్ట పవన్ రెడ్డి, నర్ర మధుకర్ రెడ్డి, బక్లతట్ల రాకేష్, బూర్గుల కుమార్, పాల్గొన్నారు.



# బీసీల రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి



**జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు, బీసీ సంఘాల జేఏసీ నేతలు**

**కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 18/అక్షరం న్యూస్:** ఇల్లందకుంట మండల కేంద్రంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుత బందు విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్, ఇంగ్లే రామారావు, అన్నం ప్రవీణ్, గుండ్ల గణపతి, తిరుమల మాట్లాడుతూ 42 శాతం శాతం బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొన్ని వర్గాలు ఎందుకు అడ్డుకుంటున్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, కుల గణన ప్రక్రియ పూర్తి చేసి, శాసన సభలో బిల్లు ఆమోదం పొంది గవర్నర్ పంపిందని, గవర్నర్ కేంద్రానికి పంపడం జరిగిందని పంపి 3 నెలలు గడుస్తున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించకపోతే బీసీలు అత్యంత వెనుకబాటుకు గురవుతున్నారని, కనీస ప్రాతినిధ్యం లేక బీసీలు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. మీమేంతో మాకంతా, రిజర్వేషన్లు బీసీల న్యాయమైన హక్కు, 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎవరి హక్కులు కాలరాయట్లేదని, ఈ రిజర్వేషన్లు ఎవరికి వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కొంత మంది రెడ్డి మిత్రులు కావాలని రిజర్వేషన్లు అడ్డుకుంటూ రాక్షస ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం గల్లీలో ఓ మాట ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ బీసీల రిజర్వేన్ల అంశాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, బీసీ సమాజాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. పార్లమెంటులో వెంటనే చట్టం చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ ఇంగిలే రామారావు బీసీ నాయకులు మోత్కూరి శ్రీనివాస్, పెద్ది కుమార్, అన్నం ప్రవీణ్, మాదారపు రత్నాకర్, రావుల రాజబాబు, కనుమల్ల సంపత్, పెద్ది శివ కుమార్, రవీందర్, అన్వేష్, తిరుమల, దేవేందర్, రాజయ్య, పరమేష్, రితేష్, గట్టయ్య, మహేష్, శ్రావణి, సుమలత, రమ, తిరుపతి రెడ్డి, వెంకటేష్, సారంగం, రమేష్, సాయి, శ్రీనివాస్, తిరుపతి, మల్లయ్య, ఓదెలు, సంపత్, రాజు, సాగర్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్రెడ్డి, స్వామి, సుమన్, వీరన్న, గోపాల్ రెడ్డి, వేణు, తిరుపతి, అయిలయ్య, కుమార్, అభిలాష్, సత్తిరెడ్డి, రాజిరెడ్డి, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్, సిపిఐ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంపుకు స్పందన

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా**



**కొండాపూర్ డివిజన్ అక్టోబర్ 18**

శ్రీరామ్నగర్ లో ఉచిత హెల్త్ క్యాంప్ ను సందర్శించి టెస్టులు చేయించుకున్నారు. బీపీ, షుగర్, డెంటల్, థైరాడ్, కంటి పరీక్ష కొలెస్ట్రాల్ టెస్టులు చేసి ఆరోగ్య సూచనలు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాంప్ నిర్వహించిన అపోలో హాస్పిటల్స్ నిర్వాహకులు మేనేజర్ లావణ్య కి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. డివిజన్లో ఇలాంటి హెల్త్ క్యాంపులు నిర్వహించి నిరుపేద ప్రజలకు వైద్యం అందే విధంగా చూడాలని అపోలో హాస్పిటల్స్ యజమాన్యాన్ని కోరారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించిన అపోలో హాస్పిటల్స్ డాక్టర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంపత్ కుమార్‌ను సన్మానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా)అక్టోబర్ 18, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామానికి చెందిన సంపత్ కుమార్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభినందిస్తూ సన్మానం చేశారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాళోజి జాతీయ సాహిత్య పురస్కారం 2025. అవార్డు సంపత్ కుమార్ అందుకున్నారు. దీన్ని పురస్కరించుకొని శనివారం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో సన్మాన కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 52 గ్రంథాల రచయిత సంపత్ కుమార్ కు జాతీయ పురస్కారం రావడం అభినంద నీయమన్నారు. తెలంగాణ భాష మీద పరిశోధన చేసి గ్రంథాలు రచించిన సంపత్ కుమార్ కరాటే, యోగ విద్య లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది వివిధ రకాలుగా సమాజసేవ లో ఉండడం, 68 సార్లు రక్తదానం చేయటం సంతోష కర విషయంగా ఎమ్మెల్యే కొనియాడారు. అలాగే సంపత్ కుమార్ ను గట్టపల్లి గ్రామానికి చెందిన సుల్తానాబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనాయక్ దామోదర్ రావు , నాయకులు కొలిపాక పెద్దన్న , మాజీ ఎం.పి.టి.సి శంకర్, కోడెం అజయ్ , ధనాయక్ శ్రీనివాసరావు, నగునూరి వెంకటేశం , ఆపోప జిల్లా కార్యదర్శి పల్లా సురేష్ గ్రామ ప్రజలు హార్షం వ్యక్తం చేస్తూ సంపత్ కుమార్ ను అభినందించారు.

# ఐపీఎస్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్టోబర్ 18, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు నూతన వస్త్ర వేషధారణలో రంగవల్లులతో అందంగా అలంకరించి దీపాలు వెలిగించారు. వేడుకలలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ పాల్గొని విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి గెలిచిన సంకేతమని, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,పటాకులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండల నూతన వ్యవసాయ అధికారిగా పైడితల్లి

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్టోబర్ 18, అక్షరం న్యూస్.**



సుల్తానాబాద్ మండల నూతన వ్యవసాయ అధికారిగా పైడితల్లి బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా కాట్నపల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ.డీ.ఏ శ్రీనాథ్ ఆధ్వర్యంలో మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ డీలర్లు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏ.వో. పైడితల్లి మాట్లాడుతూ రైతులకు ఏ సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కోరారు. రైతు బంధు, రైతు భీమ వంటి వాటికి ఇంక ఎవరైన దరఖాస్తులు చేసుకోనీ వారు వ్యవసాయ కార్యాలయంలోకి వచ్చి చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్ రెడ్డి, గట్ల మల్లారెడ్డి, తిరుపతి రావు, రవీందర్ రావు, సిరిపురం రమేష్‌తో పాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రామగుండం నియోజకవర్గంలో బంద్ విజయవంతం....!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శనివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ బంద్‌కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయిలో సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో,రామగుండం నియోజకవర్గంలో బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి గారి ఆధ్వర్యంలోనేడు ఉదయం 7:00 గంటలకు గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద నుండి బంద్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు గోదావరిఖని పరిసర ప్రాంతాల్లోవర్తక వ్యాపారులను, పౌరులను స్వయంగా కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు. తమ డిమాండ్ న్యాయసమ్మతమైనదని అవగాహన కల్పిస్తూ,అందరూ స్వచ్ఛందంగా దుకాణాలు, వ్యాపార సముదాయాలను మూసివేసి బంద్ విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారు. బంద్ కార్యక్రమం పూర్తిగా శాంతియుతంగా సాగింది. బిజెపి కార్యకర్తలు బీసీల కు న్యాయం జరగాలని నినాదాలు చేస్తూ,ప్రజల్లో బీసీ రిజర్వేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడు తూ... "బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయకపో వడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అన్నారు. బీజేపీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం కట్టుబడి ఉందని తెలియజేశారు. బీసీ వర్గాలు సామాజిక, ఆర్థికంగా ముందుకు సాగాలంటే రిజర్వేషన్ హక్కు అత్యవసరం అనితెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలి" అని తెలియజేశారు.. ఈ బంద్ విజయవంతం కావడానికి రామగుండం ప్రజలు చూపిన సహకారం పట్ల కందుల సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కుల భాస్కర్ రెడ్డి,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల నరహరి,మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమన్న,బోడకుంట సుభాష్ ,మాజీ కార్పొరేట్ పిడుగు కృష్ణ,మాజీ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్,బండారి శ్యామ్,మాడ ప్రభాకర్ రెడ్డి, జక్కన బాలు,పులి విష్ణు వర్ధన్ రెడ్డి,అందే రాజ్ కుమార్,మెరుగు శ్రీనివాస్,గొల్లూరు పురుషోత్తం, మిడివెల్లి అంజి, బూడిదహర్ష ,జక్కుల పద్మ ,బుంగ మహేష్ ,బియ్యాల మహేందర్,శిలారపు కళ్యాణ్ ,గుంపుల వంశీ తధితరులు పాల్గొన్నారు.




# రెండవ రోజు వైభవంగా జరిగిన ఆలయ పునరుద్ధరణ వేడుకలు...



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ఐ.బి. కాలనీలో గల శ్రీ విఘ్నేశ్వర-భక్తాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ మహోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ పునరుద్ధరణ దాతలు కార్యక్రమం నిర్వాహకులు అంబటి సరోజిని, మల్లికార్జునరావు ల కుమారుడు%-%కోడలు శ్రీ ఆర్చన- సంతోష్ రావు అంబటి దంపతులు లతోపాటుఆలయ నిర్వాహకులు, ఐ.బి. కాలనీ భక్తులు, స్థానికులు ఈ వేడుకలు విశేష భక్తి, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా శనివారం మన్యుసూక్త సంపుటి హెూమం, హనుమాన్ మూలమంత్ర హెూమం, సుందరకాండ పారాయణ ముగింపు, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. 26 సంవత్సరాల చరిత్ర గల శక్తివంతమైన ఆంజనేయ స్వామి దేవాలయ విశిష్టతను వివరించారు ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులతో పాటు ముఖ్య అతిథులుగారామగుండం ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్,సింగరేణి జీఎం లలిత్‌కుమార్,ట్రాఫిక్ ఏసీపీ. శ్రీనివాస్,ఏసీపీ మడత రమేష్,సీఐ ఇంద్రసేనరెడ్డి, రాజేశ్వర్ రావు, ఎస్ఐలు,కందుల పోచం-సంధ్యారాణి, సోమరపు లావణ్య-అరుణ్ దంపతులు, కౌశిక్ లత-హరి,ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరశర్మ, శ్రీరాంబట్ల శివశర్మ,పీచర శ్రీనివాస్, డా. జగన్ మోహన్ రావు, గంట రవి, కొట్టె నరేష్, గంప శ్రీను, పల్లెర్ల సత్యనారాయణ, కూడికాల కృష్ణ, కె. సంపత్ రెడ్డి,ఏ. కొండల్ రెడ్డి, బూర్ల రమేష్ భక్తులు సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను పొందారు.



## కేసముద్రం,ఇనుగుర్తి పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ రామ్ సుధీర్ రామ్నాథ్ కేకన్.





**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 18/అక్షరం న్యూస్ :-**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకాన్, ఐపీఎస్ కేసముద్రం సర్కిల్,కేసముద్రం పోలీస్ స్టేషన్, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్‌లలో ఎస్పీ పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.సిబ్బంది విధుల నిర్వహణ,రికార్డుల నిర్వహణ, భౌతిక వసతులు మరియు ప్రజలతో సంబంధాలపై ఎస్పీ సమీక్ష చేశారు.విధుల్లో నిజాయితీ,క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజలను కలసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు.పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టసువ్యవస్థ కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భనలో కేసముద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్, ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలి



### గుండెపురి వెంకన్న

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 18/అక్షరం న్యూస్:-**
బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కేటాయించాలని ఈ దేశంలో నే మొట్టమొదటిసారి రాహుల్ గాంధీ పిలుపుమేరకు శనివారం తెలంగాణలో కుల శనివారంగణన చేపట్టి శాస్త్రీయ పద్ధతిలో దానిని నిర్వహించి ఈ రాష్ట్రంలో అత్యధికంగా బీసీలు ఉన్నారు వారి జనాభాకు అనుకూలంగా వారికి న్యాయంగా 42 శాతం రిజర్వేషన్లు కేటాయించవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేశారు. కాబట్టి మన రాష్ట్రంలో ఉన్న అన్ని కులాల బీసీ ప్రజలు దాన్ని సాధించడంలో మీ వంతు సహాయం సహకారాలు మన హక్కుల సాధనకు వినియోగించాలని సవినయంగా విన్నవించుకుంటున్నాను.

## 42%రిజర్వేషన్ అమలు చేయాలనీ రాస్తారోకో చేసిన బిఆర్ఎస్ నాయకులు



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 18(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని కోలనూర్ గ్రామములో బీసీలకు మద్దతుగా 42% రిజర్వేషన్ కల్పించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు ర్యాలీలు నిర్వహించి దుకాణాలను పాఠశాలలను బంద్ చేయించారు అనంతరం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు 42% రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు వెంటనే .పోత్కపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న నాయకులను అదుపు చేసి రవాణా కు అంతరాయం లేకుండా చేశారు .ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బండారి ఐలయ్య యాదవ్ ,సుద్దాల ప్యాక్స్ ఛైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్, కాశవేని నరేష్ యాదవ్, మద్దెవేన రవి యాదవ్ , బోయిని కుమార్ యాదవ్, ఓదెల నరేందర్, మద్దెల శ్రీనివాస్, కనుకుంట్ల సాయిలు, వెంకటేష్ యాదవ్, ఎలగందుల సదయ్య యాదవ్, తోట చందు, వేల్పుల ఐలయ్య యాదవ్, గుండెటి అరవింద్, మారవేన సాయిలు, మాటేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్స్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నిరసన ర్యాలీ

### ౼బీసీ లను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు - మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు-
### ౼ఉద్యమాలతోనే బీసీ ల 42 శాతం బిల్లు సాధ్యం - కేజీ కేఎస్ శాతం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ
### ౼బీసీ బిడ్డలు రోడ్లపైన వంటా వార్పు కార్యక్రమానికి సిద్ధం కావాలి - సమ్మిగౌడ్ చిలువేరు

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 18/అక్షరం న్యూస్ :-**
బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పటికీ బిజెపి పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ మాత్రం రాత్రి అనుకొని తెల్లారి పార్లమెంట్లో ఈ డబ్ల్యూ ఎస్పెట్టి అమలు చేశారని బీసీ రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని అన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం. వి. రమణ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని,రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు. శనివారం రాష్ట్ర బంద్ జయప్రదంగా జరిగిందని పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.
రాబోయే కాలంలో బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్రం లో బీసీ బిడ్డలు 60 శాతం






పైబడి ఉండి కూడా గత కొన్ని దశా బ్దాలుగా సామాజికంగా రాజకీయంగా,ఆర్థికంగా అన్నీ అంశాలలో అణిచివేయబడుతున్న బీసీ వర్గాల ప్రజలు ఇప్పటికయినా రాజకీయ పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా పోరాడి మనమేంతో మనకంత వాటాను దక్కించుకోవాలని అన్నారు.పార్టీపరంగా ఇచ్చే రిజర్వేషన్ లు మనకు శాశ్వత%శీ% కాదనీ రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడల్లో మనము పావులు కావొద్దని,మనము అడిగే 42 శాతం రిజర్వేషన్ న్యాయపరమైన,రాజ్యాంగ%శీ% లో పొందుపరిచబడిన విషయమని అన్నారు.10 శాతం ఈ డబ్ల్యూ సి కోటా రిజర్వేషన్ తోనే 50శాతం రిజర్వేషన్ ఎత్తివేత క్రాస్ అయ్యిందని,ఆ రోజుతోనే 110 శాతం రిజర్వేషన్ లో మన భారత రాజ్యాంగ వ్యవస్థ,మనము ఉన్నామని ఇది కోర్ట్ లు గుర్తించాలని అన్నారు.78 ఏళ్ళ స్వతంత్ర భారతం లో 60 శాతం పైబడి ఉన్న బీసీ బిడ్డలు ఇంకా అరువులు జాసి అడుక్కునే పరిస్థితి రావడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యంగానికి కూడా మచ్చ అని అన్నారు.రాజ్యాధికారం తోనే దేశం లో సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరుగుతుందని అప్పుడే భారత రాజ్యాంగ వ్యవస్థ విలువ పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోలి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, జి ఎం పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మ, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, సిఐటియు నాయకులు జి నరేష్, మరియు వివిధ రాష్ట్ర వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి ఎస్సై దీకొండ రమేష్

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 18(అక్షరం న్యూస్)**
విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఓదెలలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినీలకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలనిచదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు.విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉండాలి. భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి ఉపాధ్యాయులు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలి. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మైనర్లు



డ్రైవింగ్ చేయరాదు ఒకవేళ డ్రైవింగ్ చేయవలసి వస్తే హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి. మత్తు పదార్థాలకు గుట్కాల మద్యపానియాల అలవాట్లకు దూరంగా ఉండాలి అమ్మాయిలు మహిళలు పట్ల గౌరవం కలిగి ఉండాలి అసభ్యంగా ప్రవర్తించకూడదు. ఈవ్ టీజింగ్ రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్ళకూడదు తల్లిదండ్రులను గురువులను ఉపాధ్యాయులను గౌరవించాలి ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలి అని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై దికొండ కొండ రమేష్ పాఠశాల ఎస్ఓ జ్యోతి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు

### జీవనశైలి మార్పుల వల్ల వయసుతో సంబంధం లేకుండా హార్ట్ స్ట్రోక్స్ సిపిఆర్ పై జిల్లా కోర్టులో అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 18 అక్షరం న్యూస్**
సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు అని జీవనశైలిలో మార్పుల వల్ల వయసుతో సంబంధం లేకుండా హార్ట్ స్ట్రోక్స్ వస్తున్నాయని అన్నారు జిల్లా జెడ్జి కే. సునీత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో శనివారం సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసుసిటేషన్ పై అవగాహన కార్యక్రమం సునీత కుంచాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, పెద్దపల్లి సహకారంతో జిల్లా కోర్టు సిబ్బందికి, అడ్వకేట్ ల కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా.మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం వారు పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ జీవన శైలిలో మార్పులు తెచ్చుకోవాలని నిత్యం వ్యాయామం చేయాలన్నారు తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలని ఉప్పు వాడకాన్ని



తగ్గించాలన్నారు అధిక బరువు నియంత్రణలో పెట్టుకోవాలి అని సూచించారు. ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలని నాడి పనిచేయడం లేదని గమనించిన వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చని ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు. జిల్లా జడ్జి కె.సునీత మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్ లు ఈ ప్రక్రియ యందు అవగాహన పెంపొందించుకోవాలి అని అన్నారు ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుందని ఎవరికైనా గుండె ఆగిన సందర్భంలో సరియైన సమయంలో స్పందించి సిపిఆర్ చేసి ప్రాణాలను రక్షించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, సెక్రటరీ కె.స్వప్న రాణి , ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. కిరణ్ కుమార్, డా.మమత, న్యాయవాదులు మరియు జిల్లా న్యాయస్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# రఘునాథపల్లి మండలంలో బీసీ బంద్ విజయవంతం





**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) అక్టోబరు 18:**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శనివారం నిర్వహించిన తెలంగాణ బంద్ మండలంలో సంపూర్ణంతో పాటు విజయవంతంగా జరిగింది. బంద్ సందర్భంగా మండల కేంద్రంలో వ్యాపార వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందగా మూసి వేసి సంపూర్ణ మద్దతు తెలిపాయి. బంద్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, ఎంఆర్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సర్వీసు రోడ్డుపై బీసీ జేఏసీ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు రాజకీయాలకతీతంగా బీసీలంతా ఐకమత్యంతో పోరాటం కొనసాగించాలని, అలాగే బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఉప ఎన్నికతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి బీసీలంత సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఎండి, బాషుమియా, పర్శ సిద్దేశ్, తోటకూరి రమేష్, కొలిపాక మల్లేష్, కొయ్యడ ప్రభాకర్, కడారి రవి బీఆర్ఎస్. జిల్లా నాయకుడు వై.కుమార్ గౌడ్, జిట్టె వీరస్వామి, సిపిఎం, సిపిఐ నాయకులు గంగాపురం మహేందర్, కావటి యాదగిరి, టీడిపి నాయకులు బొక్క రాంచంద్రయ్య, ఎడ్ల మల్లేష్, ఎంఆర్పిఎస్ నాయకుడు కొయ్యడ మల్లేష్, కూరపాటి సుధాకర్, ముప్పిడి సాంబ, కోళ్ల శ్రీనివాస్, కట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ పొందిన వెల్దికి చెందిన నీరటి లావణ్య

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 18:**
ఉస్మానియా యూనివర్సిటీ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన నీరటి లావణ్య డాక్టరేట్ పొందారు. ఉస్మానియా యూ నివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్ డి పూర్తి చేయగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపక బృందం శనివారం పిహెచ్ డి పట్టా అందించి లావణ్యను అభినందించారు



# "పోషణ అభియాన్ పోషణ మాసం" కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరయ్యారు.



"సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల కోసం 'శ్రీమంతం' కార్యక్రమం మరియు పిల్లల కోసం అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి ఆరోగ్యం, విద్య మరియు పోషణ ప్రధానాధారాలు అని తెలిపారు. మహిళలు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజం బలంగా ఎదుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో సి పి డి ఓ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

# సుల్తానాబాద్ పట్టణంలో బీసీ బందు విజయవంతం




**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా), అక్టోబర్ 18, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ పట్టణం లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీ బందు సుల్తానాబాద్ పట్టణంలో విజయవంతం అయ్యింది. అఖిలపక్షాల ఆధ్వర్యంలో బందు ప్రశాంతంగా సాగింది. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్, బిజెపి, బహుజన సమాజ్ పార్టీ లతోపాటు అన్ని కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల మేధావులు,ఈ బందు లో పాల్గొన్నారు. ఉదయం నుంచే పట్టణంలో వ్యాపార వాణిజ్య సముదాయాలను మూసి వేయాలని కోరడం,అందుకు వారు సానుకూలంగా స్పందించడం తో ప్రశాంతంగా బందు కొనసాగింది. బందు లో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా, బీసీ రిజర్వేషన్ల గురించి,వాటి అమలు, అవసరాలు,రాజ్యాధికారం, ఎంత అవసరమో వివరించారు. అన్ని పార్టీల నేతలు బందు లో పాల్గొని రిజర్వేషన్ల ప్రాముఖ్యత పై మాట్లాడారు. కాగా సి. ఐ . సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

# ఎన్టిపిసి రామగుండంలో గెలిచిన బిఎంఎస్ నాయకులతో ఈడి ఇంటరాక్షన్ సమావేశం


**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సెప్టెంబర్ 25న జరిగిన ప్రాతినిధ్య ఎన్నికల్లో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మెజారిటీ యూనియన్‌గా అవతరించిన సందర్భంగా ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామగుండం %డ% తెలంగాణ మరియు హెడ్ ఆఫ్ ది ప్రాజెక్ట్ చందన్ కుమార్ సమంత బీఎంఎస్ ప్రతినిధులను ఇంటరాక్షన్ మీటింగ్‌కు ఆహ్వానించారు. శనివారం ఏడిపి బిల్డింగ్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. గెలుపొందిన బిఎంఎస్ కార్యవర్గం ను యూనియన్ ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు ఈడి ఇతర జీఎంలకు హెచ్ఆర్ ఈజీఎం విజయ్ కుమార్ సిద్దర్ కు పరిచయం చేశారు. ఈ సమావేశంలో బీఎంఎస్ నాయకులు వివిధ కార్మిక సమస్యలను, సంక్షేమ అంశాలను అధికారులకు వినిపించారు.
ఈ సందర్భంగా బీఎంఎస్ యూనియన్ నూతన కమిటీని లో అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి. మహేష్, జనరల్ సెక్రెటరీ ఎన్. సాగర్ రాజు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సి. రంజిత్ కుమార్, అదనపు జనరల్ సెక్రటరీగా . సత్యనారాయణ రెడ్డి, సలహాదారు జి. ఉపేంద్రనాథ్ రెడ్డి, ట్రెజరర్ బి. రాజశేఖర్, వెల్ఫేర్ సెక్రటరీ అరెల్లి వెంకటయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్లు బి. రాములు, పోగుల స్వామి, బుర్ర శ్రీనివాస్, ఆర్. బాలయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎం. పర్వతాలు, గాండ్ల కొమరయ్య వీ.డి.ఎస్.వి. శేషు కుమార్, ఆఫీస్ సెక్రటరీ కె. దిలీప్ పాల్గొన్నారు. 33 సంవత్సరాల తర్వాత గెలిచిన బిఎంఎస్ నాయకులను డైరెక్టర్ ప్రశంసించారు. యాజమాన్యంతో కలిసి పని చేయాలని కోరారు.




విదేశాంగ విధాన నిపుణుడు, రక్షణ రంగ వ్యూహకర్త, భారతీయ మూలాలున్న ఆష్లే టెల్లిస్ అమెరికాలో అరెస యారు. ఆయనను ఫెడరల్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు వర్జీనియాలోని యూఎస్ అటార్నీ కార్యాలయం వెల్లడి చేసింది. అమెరికాకు చెందిన రక్షణ రహస్యాలు ఆయన కలిగి ఉండడతోపాటు చైనా అధికా రులతో రహస్య సమావేశాలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయన్ని అరెస్ట్ చేశారు. అలాగే ఆయన నివాసంలో సైతం సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో రహస్య పత్రాలను గుర్తించి.. వాటిని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆష్లే టెల్లిస్ రక్షణ రంగానికి చెందిన అత్యంత కీలకమైన కలిగి ఉండడం ద్వారా ఆయన నిబంధనలు అతిక్రమించారని ప్రాసిక్యూటర్స్ ఆరోపిస్తున్నారు. ఇంకోవైపు యూఎస్ న్యాయవాది లిండ్సే హాలిగన్ పత్రిక ప్రకటన ద్వారా ఆయనపై అభియోగాలను ప్రకటించారు. ఆష్లే డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌లో కాంట్రాక్టర్‌గా విధులు నిర్వర్తించారు. 2001 నుంచి ఆయన ఈ విభాగంలో పని చేస్తున్నారు. ఆ క్రమంలో దేశ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని చట్టవిరుద్ధంగా ఆయన కలిగి ఉన్నారు. అయితే ఇటీవల తన కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగిని.. రహస్య పత్రాలకు సంబంధించిన ప్రింట్లు ఇవ్వాలని కోరినట్లు ఫెడరల్ అధికారులు చెబుతున్నారు. అందులో భాగంగా అమెరికా ఎయిర్ ఫోర్స్‌లోని సైనిక సామర్థ్యాలకు సంబంధించిన పత్రాలను ప్రింట్ చేసినట్లు వారు వెల్లడించారు. అలాగే పలుమార్లు చైనా అధికారులతో ఆష్లే సమావేశమయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇచ్చిన బహుమతులు సైతం ఆష్లే తీసుకున్నారని ఫెడరల్ అధికారులు స్పష్టం చేశారు. ఈ కేసులో ఆయన దోషిగా తేలితే కనుక.. పదేళ్ల జైలు శిక్షతోపాటు రెండు లక్షలకు పైగా దాలర్లను ఆయనకు జరిమానాగా విధించే అవకాశం ఉంది.




# ఇది చెత్త ఫోటో..

టైమ్ మ్యాగజైన్‌లో తన గురించి ప్రచురితం అయిన కథనం సంతృప్తి పరంగా ఉందని.. కానీ కవర్‌పై ఉన్న ఫోటో అసలు బాగలేదని పేర్కొన్నారు. తన జుట్టును కనిపించకుండా చేశారని మండిపడ్డారు. టైమ్ మ్యాగజైన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఆయన సొంత సోషల్ మీడియా సోషల్ ట్రూత్‌లో మ్యాగజైన్‌పై రాసుకొచ్చారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురితం చేసిన ఓ కథనం కవర్ పేజీపై తన ఫోటోలో జుట్టు సరిగా కనిపించకపోవడంతో ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ మీద టైమ్ మాగజైన్ అనే కథన ప్రచురితం చేసింది. గాజా శాంతి ఒప్పందంలో ఆయన చేసిన కృషికిగాను ఈ కథనం ప్రచురించింది. టైమ్ మ్యాగజైన్‌లో తన గురించి ప్రచురితం అయిన కథనం సంతృప్తి పరంగా ఉందని.. కానీ కవర్‌పై ఉన్న ఫోటో అసలు బాగలేదని పేర్కొన్నారు. తన జుట్టును కనిపించకుండా చేశారని మండిపడ్డారు. జుట్టుపై ఏదో తేలియాడుతున్నట్లుగా చూపించారన్నారు. ఈ ఫోటో చూడటానికి చాలా విచిత్రంగా ఉందని తెలిపారు. తనకు ఎప్పుడూ కింది యాంగిల్ నుంచి తీసే ఫోటోలు నచ్చవని స్పష్టం చేశారు. తన ఫోటోల్లో ఇది చెత్త ఫోటో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే దీన్ని ఖండిస్తున్నానని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు ఎందుకు చేస్తున్నారు..? ఏం చేస్తున్నారు..? అంటూ టైమ్ మ్యాగజైన్ మేనేజ్‌మెంట్‌పై ట్రంప్ మండిపడ్డారు. అయితే.. టైమ్ మ్యాగజైన్‌ను ట్రంప్ విమర్శలు చేయడం ఇదే తొలిసారేం కాదు. ఫిబ్రవరిలో.. డోజ్ చీఫ్‌గా ఉన్న ఎలాన్ మస్క్ ఓవల్ ఆఫీస్‌లో రెజల్యూట్ డెస్క్ మీద కూర్చున్నట్లు ఓ ఫొటోను టైమ్ మ్యాగజైన్ ప్రచురించింది. ఆ సమయంలో ట్రంప్ ఆ ఫోటోను చూస్తూ.. అసలు టైమ్ మ్యాగజైన్ ఇంకా నడుస్తుంది అనుకోలేదు అంటూ ఎద్దేవా చేశారు.

# అవి పాకిస్థాన్ యుద్ధ ట్యాంకర్లేనా.. అఫ్గాన్ వీధుల్లో ర్యాలీ.. పాక్ మంత్రి ఏమన్నారంటే..

కొద్ది రోజులుగా సరిహద్దు ఘర్షణలతో అట్టుడికిన పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ 48 గంటల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాయి. తాలిబన్ల వినతి మేరకు కాల్పుల విరమణకు అంగీకరించినట్టు పాక్ సైన్యం ప్రకటించింది. పాక్ విన్నపం మేరకే తాము కాల్పుల విరమణకు ఒకే అన్నామని తాలిబన్లు ప్రకటించారు. కొద్ది రోజులుగా సరిహద్దు ఘర్షణలతో అట్టుడికిన పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ 48 గంటల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాయి. తాలిబన్ల వినతి మేరకు కాల్పుల విరమణకు అంగీకరించినట్టు పాక్ సైన్యం ప్రకటించింది. పాక్ విన్నపం మేరకే తాము కాల్పుల విరమణకు ఒకే అన్నామని తాలిబన్లు ప్రకటించారు. కాల్పుల విరమణకు ముందు ఇరు దేశాల బలగాలు బుధవారం పలుచోట్ల పరస్పర దాడులకు తెగబడ్డాయి.

బుధవారం సాయంత్రం ఆరు గంటల నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది .కాల్పుల విరమణకు ముందు అఫ్గాన్‌లోని ఆగ్నేయ స్పిన్ బోల్డాక్ ప్రావిన్స్ వీధుల గుండా యుద్ధ ట్యాంకులు ర్యాలీగా వెళ్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి . బుధవారం సరిహద్దు ఘర్షణల సమయంలో అఫ్గాన్ దళాలు పెద్ద సంఖ్యలో పాక్ సైనికులను చంపాయని, ఆ దేశ ఆయుధాలు, ట్యాంకర్లను స్వాధీనం చేసుకున్నాయని తాలిబన్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ ఎక్స్ ద్వారా ప్రకటించారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వానాకాలంలో బోడకాకర కూర తింటే ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?



బోడ కాకరకాయ  చూడటానికి గుండ్రంగా, ఆకుపచ్చగా, దానిపైన సుతిమెత్తని పిలకలతో ఉంటుంది. ఈ బోడ కాకరకాయలతో కూర వండితే వచ్చే రుచి గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే బోడ కాకరకాయ కూరతో రుచి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలు ( ఉన్నాయి. ముఖ్యంగా వానాకాలంలో బోడకాకర కాయ కూర తినడంవల్ల ఆరోగ్యపరమైన లాభాలు చాలా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..బోడ కాకరకాయను ఆరోగ్యపరంగా ఉత్తమమైన కూరగాయల్లో ఒకటిగా చెప్పవచ్చు. ఎందుకంటే చికెన్, మటన్ లాంటి మాంసాహారాల్లో కూడా లభించని పోషకాలు బోడకాకరకాయలో లభిస్తాయి. మరీ ముఖ్యంగా వర్షకాలంలో ఈ పోషకాల మోతాదు ఎక్కువ. అందుకే వర్షాకాలంలో బోడ కాకర తినడంవల్ల వైరల్ ఇన్ఫెక్షన్‌లు దరిచేరవట. బోడకాకరలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ తమ డైట్‌లో బోడకాకరను చేర్చుకోవాలని నిపుణులు చెబుతుంటారు.ోడ కాకరలో ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, అమైనో ఆమ్లాలు, ప్లేవనాయిడ్స్, పోటాషియం, ఫాస్పరస్ లాంటివి ఉంటాయి. అందుకే వర్షకాలంలో తప్పకుండా బోడకాకరను తినాలని అంటారు. డయాబెటిస్ ఉన్నవారు కూడా వర్షాకాలంలో బోడ కాకరకాయ తినడంవల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బోడకాకరలో గ్లైసెమిక్ తక్కువగా ఉండటంవల్ల మధుమేహులకు మేలు చేస్తుంది.బోడకాకరలో విటమిన్ సీ కూడా పుష్కలంగా ఉంటుంది. అదేవిధంగా ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, ఫాస్పరస్ లాంటి వాటిని ఎక్కువ మోతాదులో కలిగి ఉంటుంది. అందుకే బోడ కాకరను తరచూ తినడంవల్ల క్యాన్సర్ లాంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. అంతేగాక బోడకాకర రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిసుంది. గుండె సమస్యలను కూడా దరిచేరనివ్వదు.బోడ కాకరలో విటమిన్ సీతోపాటు కాల్షియం కూడా పుష్కలంగా ఉంటుంది. దాంతో ఇది ఎముకల బలోపేతానికి బాగా పనిచేస్తుంది. బోడకాకరను వర్షాకాలంలో తినడంవల్ల వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్స్ లాంటి వాటి నుంచి రక్షణ కలుగుతుంది. బోడ కాకరలో ఎక్కువ మోతాదులో పొటాషియం ఉండటంవల్ల రక్తపోటును నియంత్రిస్తుంది. అందుకే బీపీ రోగులకు ఇది మంచి ఔషధమని చెప్పవచ్చు.బరువు తగ్గాలనుకునే వారికి కూడా బోడ కాకర చాలా మంచిది. ఈ బోడకాకరను ప్రతిరోజూ తినడంవల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఎందుకంటే బోడ కాకరలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దాంతో దీన్ని తరచూ తీసుకోవడంవల్ల త్వరగా కడుపునిండిన భావన కలిగి ఆకలిని నియంత్రిస్తుంది. ఫలితంగా జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది.

### రోజుకు ఎన్నిసార్లు భోజనం చేస్తే

## ఆరోగ్యానికి మంచిది..?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో.. వేళకు తినడం కూడా అంతే ముఖ్యం. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు  మినరల్స్ (%వీఱఅవతీఝశ్రీం%), ఫైబర్ (%ఖీఱఎవతీ%) లాంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. ఇక రోజుకు ఎన్నిసార్లు తినాలనేది సాధారణ అంశం. దీనికి ఒక ప్రామాణికం అంటూ ఏమీ ఉండదు. నిజానికి రోజుకు ఎన్నిసార్లు తినాలనేది వ్యక్తుల శారీరక స్థితినిబట్టి వేర్వేరుగా ఉంటుంది.సాధారణంగా అయితే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా ఆహారం తీసుకోవడం సముచితమని వైద్యులు చెబుతున్నారు. అయితే సాధారణ బరువు కంటే తక్కువ ఉన్నవారు, ఏదైనా శారీరక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నవారు రోజుకు నాలుగుసార్లు తినడం మంచిదని అంటున్నారు. దయాబెటిక్ పేషెంట్లు కూడా రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువసేపు ఆకలితో ఉంటే సమస్య మరింత పెరుగుతుందని అంటున్నారు.అదేవిధంగా ఊబకాయంతో బాధపడేవారు లేదా సాధారణం కంటే ఎక్కువ బరువు ఉన్నవారు రోజుకు రెండు లేదా మూడుసార్లు తిన్నా తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇక ఎవరైనా సరే ఆహారంలో అన్ని పోషకాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంలో ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం తక్కువ కేలరీల ఆహారం, సాయంత్రం త్వరగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలని అంటున్నారు.అయితే వ్యక్తులు వారి శారీరక స్థితిని బట్టి రోజుకు ఎన్నిసార్లు తినాలో నిర్ణయించుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఎన్నిసార్లు తీసుకున్నప్పటికీ ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని పాటించడం మేలని అంటున్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయంలో తినడంవల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేస్తుందని చెబుతున్నారు.

## జీడిపప్పును రోజూ అసలు ఎంత మోతాదులో తినాలి..?



ఎ జీడిపప్పును చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. దీన్ని అనేక మసాలా వంటల్లోనే కాక తియ్యని వంటకాల్లోనూ వేస్తుంటారు. జీడిపప్పు వల్ల వంటకాలకు చక్కని రుచి వస్తుంది. అయితే జీడిపప్పును తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ ఈ పప్పును తింటే బరువు పెరుగుతామని భయపడుతుంటారు. జీడిపప్పును వాస్తవానికి ఎక్కువగా తినాల్సిన పనిలేదు. దీన్ని రోజూ గుప్పెడు మోతాదులో లేదా 30 గ్రాముల మేర తింటే చాలు, ఎన్నో లాభాలు కలుగుతాయి. గుప్పెడు జీడిపప్పును తింటే సుమారుగా 160 క్యాలరీల శక్తి లభిస్తుంది. 12 నుంచి 13 గ్రాముల మేర ఆరోగ్యకరమైన కొవ్వులు, 5 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే 9 గ్రాముల పిండి పదార్థాలు కూడా అందుతాయి. జీడిపప్పులో విటమిన్లు కె, బి6, బి1, బి3, బి9 వంటి అనేక రకాల విటమిన్లు లభిస్తాయి. ఈ పప్పులో విటమిన్ ఇ ఉంటుంది. ఇది  శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..జీడిపప్పులో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా కాపర్, మెగ్నిషియం, జింక్, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్, సెలీనియం అధికంగా ఉంటాయి. జీడిపప్పులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, ఫాస్ఫరస్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఆస్టియోపోరోసిస్ రాకుండా రక్షిస్తాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.రోగ నిరోధక వ్యవస్థకు..జీడిపప్పులో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థకు చెందిన కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీడిపప్పులో ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ పప్పు క్యాలరీలను అధికంగా ఇస్తుంది కానీ ఇది తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. అందువల్ల జీడిపప్పును తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఇందులో ఉండే మెగ్నిషియం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా వాడుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి కూడా జీడిపప్పు మేలు చేస్తుంది. ఇందులో ఉండే ప్రోటీన్ల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.మెదడు ఆరోగ్యానికి..జీడిపప్పులో కాపర్, ఐరన్, జింక్ అధికంగా ఉండడం వల్ల ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చిన్నారులకు రోజూ ఈ పప్పును తినిపిస్తే వారి మెదడు వికసిస్తుంది. ప్రతిభావంతులుగా మారుతారు. చదువుల్లో రాణిస్తారు. జీడిపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఫినోలిక్ లిపిడ్స్, టోకోఫెరాల్స్, ఫైటో స్టెరాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా జీడిపప్పును రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## షుగర్ పేషెంట్స్..

### ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..?



ఇటీవలి కాలంలో చాలా మంది ప్రధానంగా డయాబెటిస్ బారిన పడుతున్నారు. అదేనండి.. షుగర్ బారిన. ఈ వ్యాధి బారిన పడ్డ బాధితులు ఆహారపు అలవాట్లను లు కావొచ్చు. మరి షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు చపాతీలు తినడం ఆరోగ్యానికి మంచిదేనా..? అనే విషయం తెలుసుకుందాం.

అన్నంతో పోల్చితే.. చపాతీలు డయాబెటిస్ రోగులకు మంచిదని చెప్పొచ్చు. ఎందుకంటే చపాతీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సో చపాతీలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను నెమ్మదిగా పెంచుతాయని చెబుతున్నారు. కాబట్టి డయాబెటిస్‌తో బాధపడుతున్న వారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి చపాతీలు మంచిదే అని సూచిస్తున్నారు. రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది కాబట్టి.. ప్రతి రోజు చపాతీలు తినడం వల్ల లాభాలే ఉన్నాయని చెబుతున్నారు.

మలబద్ధకం నివారణకు..రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడమే కాదు.. మలబద్ధకం నివారణకు కూడా చపాతీలు ఉపయోగపడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలకు ఉపయోగించే గోధుమ పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీంతో మలబద్ధకం నివారించడంతో పాటు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు నియంత్రణకు..బరువు నియంత్రణకు కూడా చపాతీలు దోహదపడుతాయి. ఒక చపాతీలో సుమారు 70 నుంచి 100 కేలరీలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చపాతీలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. తద్వారా ఆకలి వేయదు. దీంతో బరువు తగ్గేందుకు కూడా చపాతీలు సహాయపడుతాయి.

# యువత చేతివృత్తుల ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలి

**ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ శిక్షణ పూర్తి చేసిన గిరిజన యువతకు కలెక్టర్ అభినందనలు**

**ఎన్.ఎస్.టిఐ ,ఎఫ్.ఎఫ్.ఎస్సి ఆధ్వర్యంలో "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" శిక్షణా తరగతులు పూర్తి**

**చేతివృత్తులు ఎప్పటికీ కాలాతీతం జిల్లా కలెక్టర్ : జితేష్ వి.పాటిల్**








**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 18/అక్షరం న్యూస్**

ల జిల్లా యువత చేతివృత్తులను అభ్యసించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించి, సమాజంలో స్థిర స్థానం సంపాదించగలరని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. హైదరాబాద్‌లో ఎన్.ఎస్.టిఐ ,ఎఫ్.ఎఫ్.ఎస్సి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసిన ఎనిమిది మంది గిరిజన యువతను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేతివృత్తులు ఎప్పటికీ కాలాతీతం కాని నైపుణ్యాలు. ఈ యువత మూడు నెలలపాటు కష్టపడి శిక్షణను పూర్తి చేశారు. వారి నైపుణ్యాలతో భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి అవకాశాలను పొందడమే కాకుండా ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తారు అని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పాల్గొన్న అభ్యర్థులు ఫర్నిచర్ తయారీ, ఫిట్టింగ్స్, డిజైన్ మరియు ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లలో ప్రావీణ్యం సాధించారు. శిక్షణ పూర్తయిన తర్వాత వారికి నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, కొందరికి రూ.1 లక్ష వరకు వేతనాలు పొందే అవకాశముందని కలెక్టర్ వివరించారు. అలాగే జిల్లా యంత్రాంగం తరపున ప్రతి అభ్యర్థికి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.5,000 చొప్పున అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర యువత కూడా ఈ తరహా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని స్వావలంబన దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఫర్నిచర్ అండ్ ఫిటింగ్స్ స్కిల్ కౌన్సిల్ ఎఫ్.ఎఫ్.ఎస్సి రీజనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ప్రశాంత్ పీ. ఆధ్వర్యంలో ఎన్.ఎస్.టిఐ హైదరాబాద్ సంస్థ నిర్వహించింది. కార్యక్రమంలో ఎన్.ఎస్.టిఐ ప్రతినిధులు, జిల్లా పరిశ్రమ శాఖ అధికారులు, శిక్షణ పొందిన యువత పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న బిజెపి బంద్ లో పాల్గొనడం సిగ్గుచేటు

**-42 శాతం రిజర్వేషన్ల ను తొమ్మిదో షెడ్యూల్లో ఎందుకు చేర్చడం లేదు.**

**-సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్**



**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 18/అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ కు బిల్లు పంపి 6 నెలలు గడుస్తున్నా బిల్లును ఆమోదించకపోవడం మూలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలను మోసం చేసింది ముమ్మాటికి బిజెపి పార్టీ అని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా అట్లాగే గాంధీ చౌరస్తా నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక వైపు బీసీ బిల్లు ఆమోదించకుండా దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు పై హైకోర్టులో స్టే రావడం, సుప్రీంకోర్టులో కూడా నిరాశ గురి కావడం బలహీన వర్గాలను నిరాశపరచిందని ఆందోళన వ్యక్తం చేశారు 42 శాతం బీసీ బిల్లుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బీజేపీ సర్కార్ స్పందించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్కు పంపి మూడు నెలలు గడిచినా కూడా ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడంతో బీసీ రిజర్వేషన్ల బిల్లు జీవో నెంబర్ 9 ద్వారా అమలు చేయడానికి ప్రయత్నం చేసి అది నిలబడకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వం వహించాలన్నారు.ఇప్పటికైనా తెలంగాణలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, కుమార్,కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, సల్ల కుమార్, గిరవేణి రాజు, ఎం కిరణ్, సిరికొండ మదనయ్య, సల్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం చేస్తాం.

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు. దేశిని కోటి, సుంకరి రమేష్**



**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 18/అక్షరం న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేంత వరకు పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకర రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని చేపట్టిన రాష్ట్ర బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో వ్యాపారులు చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపిస్తే బిజెపి నాయకులు కావాలని అడ్డుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే బీసీలకు న్యాయం జరుగుతుందని బిజెపి ప్రభుత్వం కావాలని బీసీ బిల్లును అడ్డుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్. గడ్డం దీక్షిత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరశురాం, మాజీ కౌన్సిలర్స్ పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, పొనగంటి సారంగం, దిడ్డి రాము రావికంటి రాజు, పిట్టల శ్వేత రమేష్, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధా సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పూదరి శివ, ముదమల రవి, రాజు, పథకాల ప్రవీణ్, తిరుపతి, శ్రీను, భాస్కర్, ప్రవీణ్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల విలీన గ్రామాల పంటలు పండించే రైతులపై "కనికరం" చూపండి

**-రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలం కేటాయించాలి**

**-వేములవాడ ఎమ్మెల్యే కు వినతి పత్రం సమర్పించిన విలీన గ్రామాల రైతుల ఐక్యవేదిక**

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 18 (అక్షరం న్యూస్): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాల రైతులు పండించే ధాన్యాన్ని ఆరబెట్టడానికి సిరిసిల్ల రెండవ బైపాస్ లోని రగుడు నుండి వెంకటాపూర్ వరకు ఒక వైపు రోడ్డు స్థలాన్ని కేటాయించాలని సిరిసిల్ల విలీన గ్రామాల రైతుల ఐక్యవేదిక మరియు మాజీ కౌన్సిలర్లు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రగుడు, చంద్రంపేట, ముష్టిపెల్లి, చిన్న బోనాల, పెద్ద బోనాల, రాజీవ్ నగర్, పెద్దూరు, సర్దాపూర్ విలీన గ్రామాల రైతులు పండించే వరి ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలం కేటాయించి కనికరించాలని అన్నారు.గతములో మేము ఐదు సంవత్సరాలుగా సిరిసిల్ల రెండవ బైపాస్ లోని ఒక వైపు రోడ్డును వడ్లు ఆరబెట్టుకోవడానికి ఉపయోగించు కుంటున్నామని వివరించారు. కావున ఈసారి కూడా బైపాస్ లో వడ్లు ఆరబెట్టుకోవడానికి అవకాశం కల్పించి ప్రతి గ్రామానికి వార్డుకు 5 ఎకరాల భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్, 24 వ వార్డు బుర్ర లక్ష్మి శంకరయ్య, ముష్టి పెల్లి మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్ మరియు రగుడు, చంద్రంపేట, ముష్టి పెల్లి, రాజీవ్ నగర్, చిన్న బోనాల, పెద్ద బోనాల, పెద్దూర్, సర్దాపూర్, విలీన గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# 42 శాతం అమలు చేయాలి..
# ముస్తాబాద్ లో బంద్ విజయవంతం





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-18(అక్షరం న్యూస్)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ ముస్తాబాద్ లోవిజయవంతంగా ముగిసింది.బందులో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బందును విజయవంతం చేశారు. వ్యాపార సముదాయలు, వైన్స్ షాపులు దుకాణాలను, పెట్రోల్ బంకులు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు స్వచ్ఛందంగా బంధును పాటించాయి. ఈ సందర్భంగా రహదారి పై వంట వార్పు కార్యక్రమం నిర్వహించారుసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీసీ కమిషన్ సిఫారసులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. బీసీ జేఏసీ నాయకులు శాంతియుతంగా బంద్ నిర్వహించినందుకు ప్రజ లకు, వ్యాపార వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు

# బీసీల పట్ల బీజేపీ-బీఆర్ఎస్ కపట ప్రేమ: ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ బీసీ బంద్ సందర్భంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెరగాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన నిర్వహించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ పంపినప్పటికీ కేంద్రం నుంచి స్పందన రాలేదని విమర్శించారు. కేంద్రంలో ఎనిమిది మంది తెలంగాణ ఎంపీలు, ఇద్దరు మంత్రులు ఉన్నా గవర్నర్‌ను ఒప్పించలేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్లను తగ్గించి ఇప్పుడు బీజేపీతో కలిసి కపట ప్రేమ ప్రదర్శిస్తోందని మండిపడ్డారు.బీసీ హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని రాజ్ ఠాకూర్ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ మాజీ కార్పొరేటర్లు, విభాగాధ్యక్షులు పాల్గొన్నారు.

# ఖిలాషాపూర్ సర్వాయి పాపన్న కోటను పరిశీలించిన రాష్ట్ర పురవాస్తు శాఖ సంచాలకులు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 18:**


జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ లో మూడున్నర శతాబ్దాల క్రితం సర్వాయి పాపన్న నిర్మించిన కోట సంరక్షణతో పాటు అభివృద్ధి కోసం అవసరమైన ఆర్థిక వ్యయ అంచనాలతో కూడిన ప్రతిపాదనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించి నిధుల మంజూరికి కృషి చేస్తానని రాష్ట్ర పురవాస్తు శాఖ సంచాలక లు ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ పాపన్న కోటను ఆయనతో పాటు ఉపసం చాలకులు డాక్టర్ పి.నాగరాజు, ఎన్.నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ జనగామ డి.బుజ్జి శనివారం సందర్శించి కోట పరిసరాలు, శి దిలమవుతున్న నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ కోట బురుజులు, గోడలపై పెరిగిన చెట్లను వెంటనే తొలగించాలని, కోట చారిత్రక, నిర్మాణాత్మక ప్రాముఖ్యతను వివరించే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూలిపోయిన, దెబ్బతిన్న కోట భాగాలను మోర్టార్ కట్టడ సాంకేతికతతో పురుద్ధరించి, చారిత్రక స్వరూపం కపాడటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసిలో బీసీ బంద్ కు కాంగ్రెస్ నాయకుల మద్దతు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ బీసీ సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ టి పి సి రామగుండంలో శనివారం బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈ బంద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కృష్ణానగర్ మేడిపల్లి సెంటర్ అన్నపూర్ణ కాలనీ ఎఫ్సీఐ క్రాస్ రోడ్ లోని షాపులు మూసి వేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అసిఫ్ పాషా వివిధ డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్ నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి రమేష్ టి పద్మ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ బీసీ బందు ఎవరిపై పోరాటం?






## ఎవరికోసం ఈ పార్టీలన్నీ బందు పాటించాయి?

ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 18(అక్షరం న్యూస్)
42% బిసి రిజర్వేషన్ పై బీసీ సంఘాలు బందు పాటించాలని పిలుపునివ్వడంతో దానికి దాదాపు అన్ని పార్టీలు బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ వామపక్ష పార్టీలు బందులో పాల్గొనడం ఎవరిపై పోరాటం ఈ బంధు ఎవరికి వ్యతిరేకం కేంద్ర ప్రభుత్వం మీదనా! రాష్ట్ర ప్రభుత్వం మీదనా! ఈ విషయాలన్నీ చూస్తుంటే హాస్యపదంగానే అనిపిస్తుంది అన్ని పార్టీలు కలిసి బీసీ బందుకు పిలుపునివ్వడం ఏమిటని కొంచెం ఆలోచిస్తే ఇది ఎవరిపై పోరాటం? ఎవరి కోసం బందుకు పిలుపు! అమాయకులైన బీసీల పైననా స్టే ఇచ్చిన కోర్టుపైననా కోర్టులో కేసు వేసిన వ్యక్తి పైననా అసలు దేనికోసం చేశారు ఎవరికీ ఏమీ అర్థం కావడం లేదు కొందరైతే ఇదేమిటని ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి నెలకొంది పార్టీలు అన్ని కలిసి బీసీలను మోసం చేస్తున్నాయా అసలు తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా రాజకీయ పార్టీలన్నీ కలిసి బీసీలను మోసం చేస్తున్నాయని సందేహం చాలా మందిలో కలుగుతుంది అసలు ఈ రాజకీయ పార్టీ నాయకులకు బీసీ రిజర్వేషన్ ఇవ్వమని ఎవరైనా అడిగారా పార్టీ నాయకుల స్వార్థం కోసమే ప్రజలను అమాయకులను చేస్తూ మాయమాటలతో ప్రజల్లో ఒక గందరగోళం సృష్టించడమే తప్ప దీనితోటి ఏం ప్రయోజనం లేదని కొంతమందికి విమర్శిస్తున్నారు లోపట అన్ని పార్టీల నాయకులు కలిసి లోకాయుక్త ఒప్పందం కుదిరించుకొని రాష్ట్ర ప్రజలు అంత గొర్రెలాంటి వాళ్ళు మనం ఏం చెప్తే అది విని రోడ్డుపై ఎక్కి ధర్నాలు చేస్తూ ఆస్తులు ధ్వంసం చేస్తారు అని దానివల్ల మనం కొంతకాలం కాలయాపన చేయాలనే ఒక దుర్మార్గమైన చర్యతో ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని కొన్ని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి 42 శాతం రిజర్వేషన్ ఎవరిని అడిగిన అది సాధ్యమయ్యే పని కాదు అని ప్రతి ఒక్కరికి తెలుసని మరి దీన్ని పట్టుకొని పార్టీలన్నీ హంగామా చేయడం ఏమిటి అని సందేహం కలుగుతుంది రాష్ట్ర ప్రజలను అన్యాయంగా అక్రమంగా రోడ్డుమీదికి పార్టీలకతీతంగా పంపించి మోసం చేస్తున్నారని ఈ గొర్రె ప్రజలకు ఎప్పుడు తెలుస్తదో ఏమో అని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాలించే ప్రభుత్వాలే ధర్నాలు చేయడం బంధువులు చేయడం ఏమిటి అని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి పరిస్థితి ఎందుకు మనకు దాపురించింది దీనికోసం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని బీసీ అంతా కలిసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడ బీసీ పోటీ చేసిన అత్యధికంగా మెజార్టీతో గెలిపించుకోకపోతే ఈ అనగారిన వర్గాల నాయకులు బీసీలను ఎప్పుడైనా తమ చెప్పు చేతుల్లో ఉంచుకొని అన్యాయం చేస్తారని ఇప్పటికైనా ప్రజలు గుర్తించాలని కొంతమంది ఆలోచన

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సాధన తరహాలో బీసీ రిజర్వేషన్ కోసం ఉద్యమిస్తాం.

### బిఆర్ఎస్ నాయకులు పొనగంటి సంపత్, పింగిలి రమేష్



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 18/అక్షరం న్యూస్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఏ విధంగా ఉద్యమం, పోరాటం చేసి సాధించుకున్నామో ఆ విధంగా పోరాటం చేసి బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు అయ్యేవరకు ఉద్యమం చేపడతామని జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, కే డి సి సి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ అన్నారు. రాష్ట్రంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బంధు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ బిల్లు అమలయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరుతూ నినాదాలు చేస్తూ పట్టణ పురవీధులగుంట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పోడేటి రామస్వామి, పొనగంటి శ్రీధర్, పొనగంటి సందీప్, తదితరులు పాల్గొన్నారు

# రిజర్వేషన్ అమలులో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా

**బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం**
**రాజకీయ రిజర్వేషన్లు కల్పించాల్సిందే**
**కోర్టుల ద్వారా కేసులు వేసి సాంకేతికంగా**
**బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల**
**నోటికాడి బుక్కను లాగేయడమే**
**బిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా**
**పెంచి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలి**
**అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మద్దతు ప్రకటించడం కాదు**
**పార్లమెంట్లో చట్టం తేవాలి**
**బంధు విజయవంతం కోసం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా,**
**ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర , జిల్లా కాంగ్రెస్ నాయకులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ .18/ అక్షరం న్యూస్**
స్వతంత్ర భారతదేశంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో నష్టపోయిన బీసీ సమాజానికి న్యాయం దక్కాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజరేషను కల్పించాల్సిందేనని, బిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి, పార్లమెంట్లో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ పరంగా సంపూర్ణంగా మద్దతు ప్రకటించి, బంధు విజయవంతం కోసం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీలకు న్యాయం చేయాలని నిర్వహించిన నిరసన ధర్నాకు ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోనేరు చిన్ని (సత్యనారాయణ) తూము చౌదరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ.. రిజర్వేషన్ అమలు విధానంలో తమిళనాడుకు ఒక న్యాయం తెలంగాణకు ఒక న్యాయమా.. ? అని ప్రశ్నించారు. జనాభా పెరిగిన దృశ్య దేశం మొత్తం ఒకే విధానాన్ని కొనసాగించి 50శాతం రిజర్వేషన్ల నిబంధనను తొలగించి జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. కోర్టుల ద్వారా కేసులు వేసి సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి బుక్కను లాక్కోవడమేనని మండిపడ్డారు. న్యాయం చేయాల్సిన స్థానంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మద్దతు ప్రకటించడం కాదు, న్యాయపరమైన సాంకేతిక అడ్డంకులు తొలిగేలా, సమస్యకు పరిష్కారం చూపేలా పార్లమెంట్లో చట్టం చేసి తమ చిత్తశుద్ధిని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అగ్రకుల రిజర్వేషన్ల కల్పనప్పుడే 50శాతం రిజర్వేషన్ల నిబంధన దాటిపోయిందని, వాటికి రాని అడ్డంకి బీసీలకు ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. అగ్రకుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించేటప్పుడు ఎస్సీ ,ఎస్టీ, బీసీ సంఘాలు స్వాగతించాయని, 7శాతం జనాబే ఉన్న జనాభాకు, పేదరికంకి మించి రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు రావాలని, ఐనా కూడా ఇప్పుడూ కల్పించే 42శాతం రిజర్వేషన్లకు కూడా అడ్డంకులు కల్పించడం న్యాయం కాదని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ సంఘాలను, పీడిత వర్గాలనంతా ఏకం చేసి 42శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, సోసైటీ చైర్మన్ హనుమంత్ రావు, కాంగ్రెస్ నాయకులు గిడ్ల పరంజ్యోతి, బాల పాసి, ఏనుగుల కృష్ణార్జున రావ్, కున్సోత్ కిషన్, అచ్చా నాగరాజు, మైనారిటీ నాయకులు ఎండి గౌస్ పాషా, ఆఫ్సర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాల సత్యనారాయణ రెడ్డి, రామ్మూర్తి, పురుషోత్తం, మహిళా నాయకులు హైమావతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



## బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతాం

### అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం
### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



ఖమ్మం,అక్టోబర్ 18: కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.
అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం
చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

### అప్పుడే బిసిలకు రాజ్యాధికారం సాధ్యం
### బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్



హైదరాబాద్,అక్టోబర్18: తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఃఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.



# ఆందోల్ టపాకాయల దుకాణంలో మంటలు

## అగ్నికి ఆహుతి అయిన కోటి రూపాయల సరుకు

సంగారెడ్డి,అక్టోబర్ 18: సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం సంగుపేట గ్రామ శివారులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కటకం వేణుగోపాల్ అండ్ సన్స్ హోల్ సేల్ అండ్ రిటైల్ టపాసుల దుకాణంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. టపాసుల ప్యాకింగ్ పేపర్ల వ్యర్థాల్లో ప్రమాదవశాత్తు నిప్పురవ్వ పడి మంటలు చెలరేగాయి. గోదాం ఆవరణలో ఏర్పాటు చేసిన హోల్‌సేల్ అండ్ రిటైల్ దుకాణాలకు మంటలు వ్యాపించాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో పాటు దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఎవరికీ ఎలాంటి ప్రాణహాని లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.కోటి విలువైన టపాసులు కాలిపోయాయని ఫైర్ సిబ్బంది ప్రాథమికంగా అంచనా వేశారు. శనివారం జరిగిన ఈ ప్రమాదంలో ఫైర్ వర్క్స్ గోడౌన్ పూర్తిగా కాలి ధ్వంసం అయ్యింది. ఈ ఘటనలో లక్షల్లో ఆస్థి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అయితే.. ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఉలిక్కిపడ్డారు స్థానికులు. గోడౌన్ పరిసరాలలో దట్టమైన పొగ కమ్మేసింది. దీపావళి వేళ ప్రమాదం జరగడంతో యజమాని కుటుంబంలో విషాదం నెలకొంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ లోని పాతబస్తీలోని ఓ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదంలో లక్షల్లో నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. పాతబస్తీ చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోక్ క్లాక్ టవర్ సమీపంలో ఉన్న ఓ ఆప్టికల్ అండ్ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో షాపులోని లక్షలు విలువజేసే వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు సమాచారం.

## కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య

### నిండుగర్భిణిని గొడ్డలితో నరికి చంపిన మామ

కుమురం భీం ఆసిఫాబాద్,అక్టోబర్ 18: కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. దహేగాం మండలంలో ఈ దారుణం చోటు చేసుకుంది. గెర్రె గ్రామంలో రాణి అనే 9 నెలల గర్భిణిని ఆమె మామ సత్యనారాయణ హత్య చేశాడు. గొడ్డలి, కత్తితో నరికి ప్రాణాలు తీశాడు. సత్యనారాయణ కుమారుడు శేఖర్ అదే గ్రామంలో ఎదురింట్లో ఉండే రాణిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు. వేర్వేరు కులాలు కావడంతో శేఖర్ తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదు. ఈ క్రమంలో కుటుంబంలో కలహాలు చెలరేగాయి. దీంతో శేఖర్, తన భార్యతో కలిసి అత్తవారింట్లోనే ఉంటున్నాడు. శనివారం అత్తమామలతోపాటు శేఖర్ అడవికి వెళ్లినట్లు తెలుసుకున్న సత్యనారాయణ.. ఎవరూ లేని సమయం చూసి.. రాణిని దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్టీ యువతిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో ఈ హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో గ్రామం ఉలిక్కిపడింది. పోలీసులు ఘటనా సథలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా




ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. 'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్ధంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు. ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్ లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని




అంటున్నారు.. ఇదే జరిగితే తెలుగునాట ప్రభాస్ 'సీక్వెల్ స్టార్'గా జేజేలు అందుకొనే పరిస్థితి నెలకొంటుంది.

# స్టంట్స్ స్వయంగా చేయడమే ఇష్టం

## అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్

తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.



# కావాలనే ఐటమ్ సాంగ్ చేశా

## నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత




ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# సరదాగా సాగే ప్రేమకథ.కె ర్యాంప్

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె-ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా-శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్.

ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలో దిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ్ రెండింటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండింది. సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్ న్సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం చేశాడు. ఈ చిత్రంలో భుజాలు కదుపుతూ ఓ కొత్త మేనరిజం మెయి÷-టనైన్ చేశాడు. నిజానికి అదొక ఎలివేషన్ లా ఉంది. మెర్సీ జాన్ పాత్రలో యుక్తి తరేజా కూడా చక్కగా చేసింది. సాధారణంగా కనిపిస్తూ.. తను అనుకున్నది సమయానికి జరగకపోతే నానా యాగీ చేసేసే డిజార్డర్ ఉన్న అమ్మాయిగా మెప్పించింది. గ్లామర్ గాను ఉంది, హీరోతో కెమిస్ట్రీ కూడా పండించింది. నరేష్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుపోయారు. ఆ పాత్రకు రాసిన సైటైర్లు, కామెడీ ట్రాక్స్ కి నవ్వని వారుండరు. దానికి తోడు మంచి ఎమోషనల్ సీన్స్ కూడా పడ్డాయి. హీరోకి తండ్రిగా, వ్యాపారవేత్తగా సాయి కుమార్ డీసెంట్ రోల్ ప్లే చేశారు. మెప్పించారు కూడా. హీరోయిన్ కి పెదనాన్నగా మురళీధర్ గౌడ్ ఇమిడిపోయారు. వెన్నెల కిశోర్ కనిపించింది కాసేపే అయినా రచ్చ రచ్చ చేశాడు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బావుంది. కేరళ విజువల్స్ బాగా క్యాప్చర్ చేశారు.




సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ ఆర్ఆర్ పతాక సన్నివేశాల్లో ఎలివేట్ అయింది. పాటలు బాగుండి విజువల్గా ఆకట్టుకున్నాయి. రొటీన్ లవ్ స్టోరీ ని దర్శకుడు తెరకెక్కించిన విధానం బాగుంది. ఇక వినోదాన్ని, భావోద్వేగాలను మేళవిస్తూ సినిమా జైన్స్ నాని సినిమా తీసిన విధానం అందరినీ అలరిస్తుందనే చెప్పవచ్చు.

# రశ్మిక మదంన్న థామా..రెండున్నర గంటలు



బాలీవుడ్ క్రేజీ హీరో ఆయుష్మాన్ ఖురానా, నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ నటిస్తున్న 'థామా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో దీపావళి కానుకగా ఈ నెల 21న జనం ముందుకు రాబోతోంది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ హారర్ మూవీకి 'యు/ఎ' సర్టిఫికెట్ లభించింది. పెద్దలతో కలిసి పిల్లలు చూసే ఆస్కారం ఉన్న ఈ సినిమా 16 సంవత్సరాల పైబడిన వారిని ఉద్దేశించిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది సీబీఎఫ్సీ. 'థామా' సినిమాలో కొన్ని మాటలను సీబీఎఫ్సీ మ్యూచ్ చేసింది. చారిత్రక, పౌరాణిక పదాలు 'అలెగ్జాండర్, సికందర్, అశ్వద్థామ' వంటి వాటిని తొలగించింది. అలానే లిప్ లాక్ సీన్ ను 30 శాతానికి తగ్గించమని పేర్కొంది. దీనితో పాటు రక్తాన్ని తాగే సమయంలో వచ్చే సౌండ్ ను కూడా మినిమైజ్ చేయమని కోరింది. ఈ మార్పులకు మేకర్స్ అంగీకరించడంతో 'యు/ఎ' సర్టిఫికెట్ ను ఇష్యూ చేసింది. 'థామా' మూవీ రన్ టైమ్ ను 2గంటల 30నిమిషాలకు మేకర్స్ లాక్ చేశారు. తెలుగులో దీపావళి సందర్భంగా విడుదలైన మరో మూడు చిత్రాలకు యు/ఎ సర్టిఫికెటే వచ్చింది. అయితే బోల్డ్ కంటెట్, డబుల్ మీనింగ్ డైలాగ్స్ కారణంగా కిరణ్ అబ్బవరం నటించిన 'కె-ర్యాంప్'కు మాత్రం 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఇప్పటికే తెలుగులో దీపావళి పండగ సందర్భంగా 'మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్' చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. ఇక రశ్మిక మందణ్ణ నటించిన 'థామా' కూడా ఈ నెల 21న విడుదలైపోతే... దీపావళి చిత్రాలలో దేనిది పైచేయి అనేది తేలిపోతుంది.

# ఓటిటిలోకి ఓజి మూవీ

## 23 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల

'ఓజీ' సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. 'పదేళ్ల క్రితం ముంబయిలో వచ్చిన తుపాను.. మళ్లీ తిరిగి వస్తున్నాడు' అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగుతో పాటు పలు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలిపింది. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఓజస్ గంభీర గా పవన్.. అభిమానుల్లో జోష్ నింపారు. ఆయన లుక్స్, యాక్షన్, తమన్ అందించిన నేపథ్య సంగీతం సినీ ప్రియుల్ని విశేషంగా అలరించాయి. అనగనగా ఒక రాజు. అతనికి రక్షణగా నిలిచిన ఓ యోధుడు. కానీ, శత్రువుల ప్రార్థనలు ఫలించి ఆ యోధుడు పదేళ్లపాటు కన్నతండ్రి లాంటి రాజుకి దూరమవుతాడు. ఇదే అదనుగా శత్రు మూక చెలరేగిపోతుంది. ఆ రాజుని ఇబ్బందులపాలు చేసి, అతని రాజ్యాన్ని అక్రమ కార్యకలాపాలకి అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తుంది. రాజుకీ, రాజ్యానికీ కష్టం వచ్చిందని తెలిశాక ఆ యోధుడు మళ్లీ తిరిగొచ్చాడు. అతను వచ్చాక ఏం జరిగిందన్నదే ఈ కథ. ఇందులో రాజు సత్య దాదా (ప్రకాశ్‌రాజ్) అయితే, ఆయనకి రక్షణగా నిలిచిన యోధుడే ఓజస్ గంభీర అలియాస్ ఓజీ (పవన్ కల్యాణ్). సత్య దాదానీ, ఆయన రాజ్యం లాంటి పోర్ట్‌ని కష్టాల పాలు చేసేందుకు వచ్చినవాడే ఓమి (ఇమ్రాన్ హష్మీ). క్రూరమైన మనస్తత్వమున్న ఓమిని... ఓజీ (క్షఉ) ఎలా ఎదుర్కొన్నాడు? ఓమి వెనక ఎవరున్నారు? అసలు ఈ ఓజీ ఎవరు? అతనికీ జపాన్‌లోని సమురాయ్ వంశానికీ సంబంధం ఏమిటి? తన పేరు చెబితే ముంబయి అండర్ వరల్డ్ ఎందుకు గడగడలాడిపోతుంది? పదేళ్ల తర్వాత కూడా మళ్లీ శత్రువుల్ని అదేస్థాయిలో భయపెట్టాడా లేదా? అన్నది మిగతా కథ





# భద్రాద్రి జిల్లా ప్రజలను అలరిస్తున్న
# కాశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్

**ఎగ్జిబిషన్‌లో అబ్బురపరుస్తున్న జలకన్యల విన్యాసాలు**

**రాత్రివేళల్లో ఎగ్జిబిషన్‌లో ఏసీ చల్లదనంతో పాటు మిరిమిట్లు గొలుపుతున్న కాంతులు**













**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ అక్టోబర్ 18/ అక్షరం న్యూస్:** జిల్లా ప్రజలకు పండుగ వాతావరణం తీసుకొచ్చిన కాశ్మీర్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ అద్భుతంగా కొనసాగుతోంది. సాయంత్రం వేళల్లో ఎగ్జిబిషన్ ప్రాంగణం ప్రజల సందడితో నిండిపోతుంది. కుటుంబాలు, పిల్లలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

**అలరిస్తున్న హస్తకళల హంగులు**

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు తమ ప్రత్యేక కళాకృతులను ప్రదర్శిస్తున్నారు. వూలెన్ షాల్స్, పట్టు దుస్తులు, చెక్కపై చెక్కిన కళావస్తువులు, కాపర్ పాత్రలు, డ్రై ఫ్రూట్స్ వంటి ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. వీటిని చూసి కొనుగోలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్న మహిళలు, ఇక్కడ ఉన్న వివిధ రకాల వస్త్రాలను, ఇంటిల్లిపాది వస్తువులను కొనుగోలు చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**పిల్లలకు పెద్దలకు వినోదం, ఆటల సందడి**

ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన జెయింట్ వీల్, మినీ ట్రైన్, డ్రాగన్ రైడ్, బంపర్ కార్లు, ఇంకా షూటింగ్ గేమ్స్, బెలూన్ గేమ్స్, టార్గెట్ గేమ్స్ పిల్లలను ఉత్సాహపరుస్తున్నాయి. ప్రతి మూలలో నవ్వులు, కేకలు, ఆనందంతో నిండిన వాతావరణం నెలకొంది.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తినుబండారాల సువాసనలు**

ఫుడ్ కోర్ట్‌లో వివిధ రకాల చాట్‌లు, పావ్ భాజీ, ఐస్‌క్రీమ్స్, జ్యూస్‌లు, ఫ్రూట్ కట్స్, వివిధ రకాల వంటకాలు అందుబాటులో ఉన్నాయి. స్థానిక తినుబండారాలతో పాటు ఉత్తర భారత రుచులు కూడా ఆకట్టు కుంటున్నాయి. రాత్రివేళల్లో కాంతుల హంగుతో, సువాసనలతో ఫుడ్ జోన్ ప్రత్యేక ఆకర్షణగా ఉంది.

**ఉత్సాహంగా సాయంత్రం వేల సేదతీరుతున్న ప్రజలు, పిల్లలు**

ప్రతిరోజూ వందలాది మంది సందర్శకులు ఎగ్జిబిషన్‌ను దర్శిస్తున్నారు.



పొందుతూ పెద్దలు , పిల్లలు ఉత్సాహంగా గడుపుతున్నారు. నిర్వాహకులు కూడా ప్రజల ఆదరణపై సంతోషం వ్యక్తం చేశారు.

మొత్తానికి ఈ కాశ్మీర్ ఎగ్జిబిషన్ కొత్తగూడెంలోని పెద్దలు, పిల్లలు మహిళలకు ఒక పండుగలా మారి, అందరికీ మధురమైన జ్ఞాపకాలను అందిస్తోంది.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609